కరీంనగర్ వార్త
కరీంనగర్, జగిత్యాల పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల
గురువారం 03, జూలై 2025 16 పేజీలు












## తెలంగాణకు అన్యాయం చేస్తే ఊరుకోం

**పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**



16లో








## కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి చేయూత



16లో

కలెక్టర్ పమేలా సత్పతి బాలబాలికలతో ఆత్మీయ సమ్మేళనం






# గల్ఫ్ నుంచి స్వగ్రామానికి మృతదేహం

## ఇజ్రాయిల్ మృతుడుకి ఎయిర్ పోర్టులో నివాళులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:







జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన రేవెల్ల రవీందర్ (57) ఉపాధి నిమిత్తం ఇజ్రాయిల్ గల్ఫ్ దేశానికి వెళ్లాడు. విధులు నిర్వర్తిసుండగా గత జూన్ నెల గుండెపోటుతో మరణించాడు. మృతదేహం జగిత్యాల పట్టణానికి తరలించడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఎన్ఆర్ఐ వైస్ చైర్మన్ భీమ్ రెడ్డి, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్ తీవ్ర ప్రయత్నా లు చేసి కుటుంబ సభ్యులకు రవీందర్ గౌడ్ మృతి దేహం అప్పగించారు.జగిత్యాల తాజా మాజీ చైర్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ దగ్గరుండి సంబంధిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డితో మాట్లాడి ఎర్ కార్గో వద్ద రవీందర్ శవపేటిక స్వగృహంకు పంపించడం జరిగింది, మృతుడి బంధువులు ముష్కం కాశీకృష్ణ, భూమయ్య, అంబటి ధీరజ్ గౌడ్ లు వెంట ఉన్నారు. దీంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరయ్యారు. కాగా మధ్యాహ్నం అంత్యక్రియలు నిర్వహించారు. మృతుడికి భార్య, ఒక్క కూతురు, కొడుకు ఉన్నారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ , మృతి చెందిన కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. అంతిమ యాత్రలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాజీ మున్సిపల్ చైర్పర్సన్ ఆడువాల జ్యోతి లక్ష్మణ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అడువాల జ్యోతి మాట్లాడుతూ గల్ఫ్ దేశాలలో మృతి చెందిన కార్మికుల కుటుంబాలను ఆదుకోవడానికి ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ప్రవేశ పెట్టిన రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా పథకం ఎందరికో ఉపయోగపడిందని అన్నారు. ఇజ్రాయిల్, మలేసియా, సింగపూర్ తదితర దేశాల్లో మృతిచెందిన వారికి కూడా రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వాలని ఆమె కోరారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను కలిసిన ముదిరాజ్ యువజన సంఘ సభ్యులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం కలిసి వినతిపత్రాన్ని అందజేసిన జగిత్యాల ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు. జగిత్యాల మోతె గ్రామ శివారులో గల సర్వేనెంబర్ 35 మోతె తాళ్ల దగ్గర మారెమ్మ గుడి దానికి సంబంధించి కబ్జా కు గురయ్యింది అని, మారెమ్మ గుడికి వెళ్లే దారి లేకుండా భక్తులు ఇబ్బంది పడుతున్నారని, అట్టి దారిని ఏర్పాటు చేసే విధంగా చొరవ తీసుకోవాలని ఎమ్మెల్యే గారిని కలిసి వినతిపత్రం అందజేసిన ముదిరాజ్ యువజన సంఘం సభ్యులు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే రెవెన్యూ అధికారుల దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ పంబాల రామ్ కుమార్ సంఘం అధ్యక్షులు నీలం పెద్దులు ఉపాధ్యక్షులు రాజేష్ ప్రధాన కార్యదర్శి కట్ట గంగాధర్ సహాయ కార్యదర్శి కట్ట రాజం కోశాధికారి జైనపురం జగదీష్ కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుని సన్నిధిలో హరితహారం

భీమదేవరపల్లి జూలై 2 ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలోనే ప్రసిద్దిగాంచిన కొత్తకొండ వీరభద్ర ఆలయంలో హరిత హార కార్యక్రమం నిర్వహిం చారు. బుధవారం రోజున దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయ ఈవో కిషన్ రావు ఆలయ ప్రాంగణంలో ఔషధ, పండ్ల, పుష్ప ఐదు రకాలమొక్కలైన జనమ, నేరేడు ,వేప,తంగేడు, కానుగా, నాటడం జరిగింది. ఆలయ అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## సిగాచి రసాయన పరిశ్రమలో పేలుడు బాధాకరం

- ◆మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి
- ◆1 కోటి రూపాయలు అందజేయాలి
- ◆మృతి చెందిన కుటుంబాలకు ఉద్యోగం అందించాలి
- ◆మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



సిగాచి రసాయన పరిశ్రమలో మృతి చెందిన వారికి ఒక్కొక్కరికి కోటి రూపాయలు అతిచడంతో పాటు ప్రతి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం అందజేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు హైదరాబాద్ లోని పాశమైలారం సిగాచి రసాయన పరిశ్రమలో పేలుడు దుర్ఘటనలో సుమారు 46మందికి పైగా మృతి చెందటంతోపాటు పదుల సంఖ్యలో తీవ్రంగా గాయపడడం మరో బోపాల్ దుర్ఘటనను తలపిస్తోందని ఈ పేలుడు దాటికి కాలినగాయాలతో క్షతగాత్రులు ఆస్పత్రుల్లో చావు బతుకుల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు మంటల్లో కాలిపోయిన శరీరాలు మాంసం ముద్దలతో పరిసరాలు హృదయవిదారకంగా మారాయి మృతులను గుర్తించేందుకు బంధువుల రక్తనమూనాలు సేకరించి డీఎన్ఏ పరీక్షల ద్వారా మృతదేహాలను గుర్తించడం పేలుడు దుర్ఘటన తీవ్రతకు అద్దంపడుతుందన్నారు1984లో మధ్యప్రదేశ్లోని బోపాల్లో యూనియన్ కార్బైన్ కంపెనీ నుండి విషయ వాయువు మిథో ఐసో సైనేట్ లీక్ కావడంతో వేలాదిమంది మృతి చెందడంతోపాటు పరిసరా ప్రాంతాల్లో విషయవాయువు వ్యాపించి, వేలాదిమంది వివిధ వ్యాధులబారిన పడిన సంఘటన తరహాలో సిగాచి రసాయనిక కంపెనీ యాజమాన్యం నిర్లక్ష్యంతో పరిశ్రమలో సంభవించిన పేలుడు దుర్ఘటనలో ఒరిస్సా ఆంధ్ర ప్రదేశ్ తెలంగాణ రాష్ట్రాలకు చెందిన నిరుపేదలు మృత్యువాతపడడంతోపాటు మరికొంతమంది తీవ్ర గాయాలతో ఆస్పత్రుల్లో చికిత్స పొందుతుండటానికి కంపెనీ యాజమాన్యం నియమ నిబంధనలు పాటించకపోవడంతోపాటు నిర్లక్ష్యంగా బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడంతోనే పేలుడు సంఘటన సంభవించిందని సిగాచి రసాయన పరిశ్రమలో పేలుడు దుర్ఘటనకు కారణమైన అంశాలపై ప్రత్యేక బృందంతో విచారణ చేపట్టి భవిష్యత్ లో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండ తగు చర్యలకు సిఫార్సులు చేయడంతోపాటు పేలుడుకు కంపెనీ యాజమాన్యం బాధ్యత వహిస్తూ బాధిత కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.1కోటి పరిహారం చెల్లించడంతోపాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగ అవకాశం కల్పించబడేవిధంగా పేలుడు దుర్ఘటనకు కారణమైన కంపెనీ యాజమాన్యంపై హత్యానేరంగా పరిగణిస్తూ క్రిమినల్ చర్యలు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోగలరని కోరారు

## సామాజిక అంశాలపై జిల్లా పోలీస్ కళ బృందం ద్వారా ప్రజలకు అవగాహన

సారంగాపూర్ ప్రభాత వార్త :





మండలం లో ని పోతారం గ్రామం లో జిల్లా పోలీస్ కళాబృందం వారు సైబర్ క్రైమ్,గంజాయి నిర్మూలన,మూఢ నమ్మకాలు, ఆత్మహత్యల నివారణ, రోడ్డు ప్రమాదాలు ట్రాఫిక్ నియమాలు, గల్ఫ్ ఏజెంట్ ల మోసాలు, సైబర్ మోసాలు,నివారణ పై అవగాహన, సీసీ కెమెరాల యొక్క ఆవశ్యకత గురించి ప్రజలకు అవగాహన కల్పించారు ముఖ్య అతిథి గాంఎస్ఐ పి.గీత పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ ఈ మధ్యకాలం లో సైబర్ నేరాలు విపరీతంగా పెరుగుతున్నాయని, సైబర్ నేరగాళ్ల మాయ మాటలు నమ్మి మోసపోవద్దని, ఎవరైనా మోసపోయినట్లైతే 1930 నంబర్ కి ఫిర్యాదు చేయాలని,పోలీస్ స్టేషన్ పరిధిలో అన్ని గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడంజరుగుతుందన్నారు. దీని వల్ల గ్రామంలో ఏ సంఘటన జరిగిన వెంటనే తెలుస్తోంది అని తెలిపారు, సిసి కెమెరాలు ఏర్పాటు సహకరించాలని గ్రామస్తులను కోరారు.తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని అన్నారు.యువత చెడు వ్యసనాలకు అలవాటు పడకూడదని,ప్రభుత్వం ,పోలీస్ తరపున అన్ని విధాల సహాయహకారులు ఉంటాయని అన్నారు. వాహన దారులు తాగి డ్రైవింగ్ చేయవద్దని,లైసెన్స్ లేకుండ వాహనాలు నడపవద్దని, వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్ ఆవశ్యకత గురించి వివరించారు. గ్రామాల్లో అనుమానస్పదంగా వ్యక్తులు కనపడితే తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి ప్రజలకు వివరించారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు వున్న పోలీస్ స్టేషన్ కు తెలియపరచాలని తెలిపారు. గ్రామంలో చిన్న చిన్న తగాదాలకు పోయి జీవితం నాశనము చేసుకోవద్దని, నేరరహిత గ్రామాలుగ చేయడానికి ప్రజలు కృషి చేయాలనీ సూచించారు. మంత్రాలు తంత్రాలు మూఢనమ్మకాలు నమ్మవద్దని, గ్రామాల్లో ఏ సమస్య వున్న వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో తెలుపాలన్నారు,లేదా 100 నెంబర్ కు ఫోన్ చేస్తే నిమిషాల్లో పోలీసులు తమ వద్దకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమం లో పోలీసు సిబ్బంది, పోలీస్ కళా బృందం సభ్యులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వర్షాకాలం అధికారులు అప్రమత్తంగా ఉండాలి

### మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్యే నాగరాజు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

ప్రస్తుత వర్షాకాలం దృష్ట్యా అధికారులు అప్రమత్తంగా ఉండాలని బల్దియా మేయర్ గుండు సుధారాణి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కే నాగరాజు అన్నారు. నగరంలోకాలనీ లలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నట్లు వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు కే ఆర్ నాగరాజు నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు. బుధవారం బల్దియా పరిధి 3 వ డివిజన్ పైడిపల్లి కొత్తగూడెం లోని ఎస్ సి,బి సి కాలనీ లలో వర్షపు నీరు తమ ఇళ్లలోకి చేరుతుందని స్థానికుల ఫిర్యాదు మేరకు స్పందించిన శాసనసభ్యులు మేయర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పర్యటించి స్థానికులతో మాట్లాడి సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. స్థానిక కార్పొరేటర్ జన్ను షిభారాణి అనిల్ కుమార్ సి ఏం హెచ్ ఓ డా.రాజారెడ్డి ఏం హెచ్ ఓ డా.రాజేష్ ఈ ఈ సంతోష్ బాబు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## కస్తూర్బాలో అటెండర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో అటెండర్ పోస్టుకు కాంట్రాక్ట్ ప్రతిపదికన అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని త్రీ సభ్య కమిటీ సభ్యులు ఎంఆర్ఓ బి.మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ ఎం.సురేష్, ఎంఇఓ ఎన్.హరిప్రసాద్ తెలిపారు. ఈ నెల 4 నుంచి 14 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ పోస్టుకు ముత్తారం మండలంలో నివసిస్తున్న మహిళలు 10వ తరగతి ఉత్తీర్ణులై, 18 సంవత్సరాల పైబడి వారై ఉండాలని సూచించారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు బయోడేటాతోపాటు 10వ తరగతి మెమో, స్టడీ సర్టిఫికేట్, కులం, నివాసం, ఆధార్ కార్డు జత చేసి కస్తూర్బా బాలికల పాఠశాలలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు సమర్పించాలని తెలిపారు. గడువు తదుపరి ఎలాంటి అర్జీలు స్వీకరించబడవని పేర్కొన్నారు.

## మోడల్ స్కూల్‌లో హెడ్ కుక్ పోస్ట్‌కు దరఖాస్తుల ఆహ్వానం

ముత్తారం, ప్రభాతవార్త:

ముత్తారం మండలంలోని దరియాపూర్ మోడల్ స్కూల్ కళాశాలలోని బాలికల హాస్టల్‌లో హెడ్ కుక్ పోస్టుకు పూర్తి స్థాయిలో కాంట్రాక్ట్ ప్రతిపదికన అర్హులైన మహిళా అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని త్రీ సభ్య కమిటీ సభ్యులు ఎంఆర్ఓ బి.మధుసూదన్ రెడ్డి, ఎంపిడిఓ ఎం.సురేష్, ఎంఇఓ ఎన్.హరిప్రసాద్ తెలిపారు. ఈ నెల 4 నుంచి 14 వరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ పోస్టుకు ముత్తారం మండలంలో నివసిస్తున్న మహిళలు 25 నుంచి 55 సంవత్సరాల మధ్య వయస్సు కలిగి ఉన్న వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని, 10వ తరగతి ఉత్తీర్ణులైన వారు వారి బయోడేటాతోపాటు 10వ తరగతి మెమో, స్టడీ సర్టిఫికేట్, కులం, నివాసం, ఆధార్ కార్డుతోపాటు గతంలో చేసిన అనుభవపు ధ్రువీకరణ పత్రం జత చేసి కస్తూర్బా బాలికల పాఠశాల ముత్తారంలో ఉదయం 10 నుంచి సాయంత్రం 4గంటల వరకు సమర్పించాలని తెలిపారు. గడువు తదుపరి ఎలాంటి అర్జీలు స్వీకరించబడవని పేర్కొన్నారు.

## గాజుల రాజయ్య మృతి పట్ల మాజీ మంత్రి రాజేశం గౌడ్ తీవ్ర దిగ్భ్రాంతి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల జిల్లా మల్లన్నపేట వాస్తవ్యులు గాజుల రాజయ్య ఇటీవల స్వర్గస్తులైన వార్త తెలుసుకున్న మాజీ మంత్రివర్యులు తెలంగాణ మొదటి ఆర్థిక సంఘం చైర్మన్ గోడిశెల రాజేశం గౌడ్ తీవ్రంగా విచారం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఆయన ఫోన్ ద్వారా గాజుల రాజయ్య కుటుంబ సభ్యులతో మాట్లాడి వారిని ఓదార్చారు. కుటుంబానికి ఈ విషాద సమయంలో ధైర్యం చేకూరాలని కోరుతూ, తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.గాజుల రాజయ్య ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త



భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షులు నారపరాజు రామచందర్ రావుని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన వరంగల్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్.అనంతరం రామచందర్‌రావు మాట్లాడుతూ కష్టపడి పనిచేసే వారికి ఫలితం తప్పక దక్కుతుందని, రాబోవు రోజుల్లో స్థానిక సంస్థల్లో అత్యధిక స్థానాల్లో బీజేపీ పార్టీ అభ్యర్థులను గెలిపించి వరంగల్ జిల్లాలో పార్టీని బూత్ స్థాయి నుండి బలోపేతం చేయాలని, ప్రజ సమస్యల పై నిరంతరం కృషి చేయాలని సూచించారు.

## గంజాయి నిందితుల అరెస్ట్

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:



కరీంనగర్ మండలంతీగలగుట్టపల్లి లోని రైల్వే గేట్ దగ్గర రూరల్ పోలీసులు వాహనాలు తనిఖీ చేస్తుండగా ముగ్గురు వ్యక్తులు ఒక మోటార్ సైకిల్ పై కరీంనగర్ వైపు నుండి వస్తూ పోలీసులను చూసి పారిపోయే ప్రయత్నం చేశారు. అప్రమత్తమైన పోలీసులు వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేయగా మోటార్ సైకిల్ ముందు కవర్ లో చూడగా అందులో మూడు కవర్ లలో ప్రభుత్వ నిషేదిత గంజాయి లభ్యమయింది. వెంటనే యస్. ఐ లక్ష్మారెడ్డి వారిని విచారించగా బండెల మణిదీక్షిత్(19), బుట్టిరాజారాం కాలనీ, కరీంనగర్, జవతి సిద్దార్థ( 19) కిసాన్ నగర్, కరీంనగర్ లతోపాటు మైనర్ బాలుడు ( 17) సుభాష్ నగర్, కరీంనగర్ కు చెందిన వారిగా గుర్తించారు. నిందితుడు మణిదీక్షిత్ గతంలో మరికొంతమంది తో కలిసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము సీలేరు ప్రాంతం నుండి గంజాయి అక్రమంగా రవాణా చేస్తూ పెట్టుబడి నెల రోజులు జైలు కు కూడా వెళ్లి వచ్చినట్లు గుర్తించారు. పట్టుబడిన నిందితులను కేసు నమోదు చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఇన్స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

## ఫిర్యాదుదారులతో మర్యాద పూర్వకముగా వ్యవహారించాలి

**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

వరంగల్ క్రైం జులై 2 ప్రభాతవార్త:



పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల అధికారులు, సిబ్బంది మర్యాద పూర్వాకంగా వ్యవహారించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ ఎల్కతుర్తి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం ఎల్కతుర్తి పోలీస్ స్టేషన్ కు తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు స్టేషన్ అధికారులు పుష్పాగుచ్చాలను అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ పరిసరాలను, వివిధ కేసుల్లో సీజ్ చేసిన వాహనాలను పరిశీలించి కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. చివరగా పోలీస్ కమిషనర్ స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలని ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలని ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాద పూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉందని పేర్కొన్నారు. ఈ తనిఖీల్లో సెంట్రల్ జోన్ డీసీపీ షేక్ సలీమా, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సిఐ పులి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## గుర్తుతెలియని వాహనం ఢీకొని వ్యక్తి మృతి

గొల్లపల్లి , ప్రభాతవార్త :



గుర్తుతెలియని వాహనం ఢీకొన్న ఘటనలో రాఘువపట్నం గ్రామానికి చెందిన రాగం సత్తయ్య (44) మృతి చెందాడు. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూలి పనులు చేసుకుని జీవించే సత్తయ్య వ్యక్తిగత పనుల నిమిత్తం గొల్లపల్లికి వచ్చాడు తిరిగి రాత్రి స్వగ్రామానికి నడిచి వెళుతుండగా గొల్లపల్లి శివారులో గుర్తుతెలియని వాహనం ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భార్య రాజవ్వ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.కృష్ణసాగర్ రెడ్డి తెలిపారు.

## ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :

కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మైలారం గోపాల్ (56) అనే వ్యక్తి చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. స్థానికుల వివరాల ప్రకారం గోపాలకు గత కొన్ని కాలం క్రితం గుండెకు సంబంధించిన ఆపరేషన్ జరిగింది. ఈ క్రమంలో తరచూ అనారోగ్యానికి గురి అవుతుండడంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం. మృతుని ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి...

### - బంగారం, వెండి ఆభరణాలు, నగదు ఎత్తుకెళ్లిన దొంగలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:



జమ్మికుంట మండలంలోని సైదాబాద్ గ్రామంలో తాళం వేసిన ఇంట్లో దొంగలు చోరీ చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... సైదాబాద్ గ్రామానికి చెందిన వేముల సత్యనారాయణ అనే వ్యక్తి బుధవారం 11 గంటలకి తన పని నిమిత్తం జమ్మికుంటకు వచ్చాడని, తర్వాత అతని భార్య అయిన వేముల సుజాత తన ఇంటికి సుమారుగా 11.50 నిమిషాలకి తాళం వేసి వనభోజనాల కోసం బయటకు వెళ్లిందని తర్వాత తన పని ముగించుకొని మధ్యాహ్నం 12.30 గంటలకి ఇంటికి వెళ్లి చూడగా తాళం పగలగొట్టి ఉండి ఇల్లు చిందరవందరగా ఉన్నదని లోపలికి వెళ్లి చూడగా బీరువాలోని రెండు తులాల బంగారం ఆభరణాలు, 12 తులాల వెండి పట్ట గొలుసులు, 26 వేల రూపాయల నగదు కనిపించడం లేదని పేర్కొన్నారు. ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు ఇంటి తాళం పగలగొట్టి దొంగతనం చేశారని ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ సుధగాని రామకృష్ణ గౌడ్ తెలిపారు.

## నేత్రదానంఅందరికీ ఆదర్శం

**"దొంతుల మోహన్ "తాను లేకున్నా... మరొకరి కళ్ళల్లో వెలుగు**

వరంగల్ బ్యూరో జూలై 2 ప్రభాత వార్త:

తాను లోకాన్ని వీడినా... మరొకరికి దృష్టిని ప్రసరింపచేసిన ధన్యజీవి.. వరంగల్ ఓ సిటీ వాస్తవ్యులైన దొంతుల మోహన్ (55) మంగళవారం రాత్రి మరణించినారు.సమాజహితాన్ని దృష్టిలో ఉంచుకొని, వారి భార్య పద్మప్రియ, కుమార్తెలు మోనిక, లిఖిత, అల్లుళ్లు అయితా వంశీకృష్ణ, బచ్చు వంశీకృష్ణ తదితరులు , దొంతుల మోహన్ నేత్రదానానికి సమ్మతించినారు.ఎల్.వి. ప్రసాద్ ఐ ఇన్స్టిట్యూట్ , హైదరాబాద్ వారి టెక్నీషియన్ రాజు, దొంతుల మోహన్ నేత్రాలను సేకరించినారు.దొంతుల మోహన్ తమ నేత్రదానంతో, బంధుమిత్రులకు, తోటివారికి స్ఫూర్తిదాయకంగా నిలిచినారు.

## ఈనెల 7న కేయూకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ రాక

*ఎడ్యుకేషన్ కేయూ, జూలై 2 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయానికి ఈనెల 7వ తేదీ (సోమవారం) 23వ స్నాతకోత్సవంను పురస్కరించుకొని, విశ్వవిద్యాలయ చాన్సలర్, తెలంగాణ రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవవర్మ ను బుధవారం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్ లో మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించినట్లు కేయూ వైస్ చాన్సలర్ ఆచార్య కె. ప్రతాప్‌రెడ్డి తెలిపారు. మొత్తం స్నాతకోత్సవ నిర్వహణ, సమయం, గోల్డ్ మెడల్స్ వివరాలు, పీహెచ్‌డీ కి సంబందించిన గణాంకాలు వివరించినట్లు, చాన్సలర్ తమ యొక్క సమ్మతి తెలియచేసినట్టు తెలిపారు. వైస్ చాన్సలర్ వెంట పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల, ఆచార్య పి.మల్లారెడ్డి ఉన్నారు.

# త్రిశక్తి మాత ఆలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు

### అమ్మవారికి లక్ష పుష్పార్చన

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:**



కోరుట్ల పట్టణంలో గణేశ నవదుర్గ మండలి ఆధ్వర్యంలో త్రిశక్తి మాత దేవాలయంలో వారాహి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవాల్లో భాగంగా వారాహి మాత కు మంగళవారం రాత్రి లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. వారాహి నవరాత్రులు ఆషాఢ మాసం లో 9 రోజులు జరుపుకునే ఒక ముఖ్యమైన పండుగ అని, ఈ వారాహి దేవిని పూజిస్తే భక్తులు శత్రువుల నుండి రక్షణ పొందుతారని, కోరిన కోరికలు నెరవేరుతాయని నమ్ముతారన్నారు. నవరాత్రులు జూన్ 26 నుండి జూలై 4వరకు జరుపుకుంటారని, వారాహి నవరాత్రుల ప్రత్యేకత ఏంటంటే శత్రువుల నుండి రక్షణ వారాహి దేవిని పూజిస్తే శత్రువుల నుండి దుష్ట శక్తుల నుండి రక్షణ లభిస్తుందని భక్తులు నమ్ముతారు. వారాహి దేవి అనుగ్రహంతో భక్తుల కోరిన కోరికలు నెరవేరుతా యని విశ్వసిస్తారు. ఆషాఢ మాసంలో ఈ నవరాత్రులు గుప్త నవరాత్రులలో భాగంగా జరుపుకుంటారని తెలిపారు.గణేశ నవదుర్గ మండలి ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుండి వారాహి నవరాత్రులు జరుపుతున్నా మని, కానీ ఈ సంవత్సరం నుండి ప్రత్యేకంగా అమ్మవారి విగ్రహం పెట్టి వారాహి పూజలు జరుగుతున్నాయని తెలిపారు. వారాహి మాత నవరాత్రులు జరుపుకోవడం కోరుట్ల పట్టణంలో ఇదే మొదటి మొదటిసారి అని ప్రతిరోజు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. దసరా నవరాత్రులకు, వారాహి నవరాత్రులకు తేడా ఉంటుందని వారాహి నవరాత్రులను గుప్త నవరాత్రులు అంటారని, ఈ మాతకు రాత్రి వేళ పూజిస్తారని, వారాహి మాతకు రాత్రి వేళలో ధూపం, దీపం, నైవేద్యం అభిషేకం హోమం ఉంటాయని, సూర్యాస్త సమయములో పూజ కార్యక్రమాలు జరుపుకుంటా రని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో గణేశ నవదుర్గ మండలి గౌరవ అధ్యక్షులు కట్ట నారాయణ, అధ్యక్షులు కటుకం గణేష్, ప్రధాన కార్యదర్శి గజ్జల శంకర్, కోశాధికారి అడువాల ప్రభాకర్ కార్యవర్గ సభ్యులు గాజుల రమేష్, లక్కంపల్లి విజయ్, నవీన్ కార్యకర్తలు కటుకం గంగారాం, చింతకింది సత్యనారాయణ, కార్తీక్, ప్రవీణ్, రాము, కళ్యాణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల ప్రొసీడింగ్ పత్రాలను అందజేసిన జువ్వాడి కృష్ణారావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని యూసఫ్ నగర్ గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రొసీడింగ్ పత్రాలను రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు లబ్ధిదారులకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి పేద ప్రజల సంక్షేమానికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొన్ని రాజం, స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు మండల బీసీ సెల్ అధ్యక్షులు ముక్కెర లింబాద్రి, మాజీ ఎంపిటిసి గుగ్గిళ్ళ ప్రియాంక సురేష్, అచ్చ లావణ్య, గోపు సురేష్, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నార.

## బాలకార్మికుల నిర్మూలనకై కృషిచేయాలి

### -జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

**మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:**

బాలకార్మికుల నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. బుధవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో బాలకార్మిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు కృషిచేయాలని, ఆపరేషన్ స్మైల్, ముస్కాన్‌లను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని అన్నారు. గత ఏడాది ఆపరేషన్ స్మైల్-25 కార్యక్రమంలో భాగంగా వివిధ డిపార్ట్‌మెంట్‌లో కలసి పనిచేసి 25మంది పిల్లలను రిస్క్యూచేయడం జరిగిందని, అందులో భాగంగా 14మంది యాజమానులపై వివిధ పోలీస్ స్టేషన్‌లలో ఎఫ్ఐఆర్ నమోదు చేయడం జరిగిందన్నారు. ఆపరేషన్ ముస్కాన్-24కార్యక్రమంలో భాగంగా గత సంవత్సరంలో 22మంది పిల్లలను రిస్క్యూచేయడం జరిగిందని వారిని వారి తల్లిదండ్రులకు అప్పగించడం జరిగిందన్నారు. బాలకార్మిక నిర్మూలనకు క్షేత్రస్థాయిలో సంబందిత విభాగాలు పక్కాగా అమలు చేయాలని ఆదేశించారు. అనంతరం జూలై 1 నుండి 31వరకు జరిగే ఆపరేషన్ ముస్కాన్-11పోస్టర్‌ను ఆవిష్కరించారు. చిన్నపిల్లలకు సంబందించి ఎలాంటి సమస్యలు ఉన్నా చైల్డ్ హెల్ప్‌లైన్ నెంబర్లు 1098, 112నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వెల్ఫేర్ అధికారిణి శిరీష, డిఎస్పి తిరుపతిరావు, డిఈవో రవీందర్‌రెడ్డి, డియంహెచ్‌వో రవిరాథోడ్, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ నాగవాణి, సంబందిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.ఎ

## చెన్నబోయిన బాబయ్య సేవలు అభినందనీయం

### - మండల విద్యాధికారి హేమలత

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**



ఆబాధి జమ్మికుంట జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్ లో స్కూల్ అసిస్టెంట్, జీవశాస్త్రం ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న చెన్నబోయిన బాబయ్య పదవి విరమణ అభినందన సమావేశాన్ని బుధవారం జమ్మికుంట పట్టణంలోని పివిఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ ఎస్జీటీగా, స్కూల్ అసిస్టెంట్ గా విద్యార్థులను తీర్చిదిద్దడంలో నిరంతరం పాఠశాలల్లో వృత్తి నిబద్ధతతో శ్రమించేవాడని కొనియాడారు. తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ లో బాబయ్య కార్యకర్తగా, నాయకునిగా ఉపాధ్యాయ, విద్యార్థుల సమస్యలతో పాటు, సామాజిక సమస్యల పరిష్కారానికి ఫెడరేషన్ పక్షాన జరిగిన అనేక పోరాటాలలో పాల్గొన్నారన్నారు. భవిష్యత్ లో విద్యారంగ పరిరక్షణ కై జరిగే ఉద్యమాలలో విరామం లేకుండా పాల్గొనాలని కోరారు. మండల విద్యాధికారి హేమలత మాట్లాడుతూ విద్యార్థులకు పాఠాలు బోధించడమే కాకుండా నైతిక విలువలు నేర్పడంలో ముందుండేవాడని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో టిపిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేరుపుల బాలయ్య, డిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి, టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు కోలా రాజమల్లు, గుంటి ఎల్లయ్య, మర్రి అవినాష్, భద్ర స్వామి, ఐలయ్య, శ్రీరామాంజనేయులు, అర్కాల శ్రీనివాస్, చంద్రశేఖర్, రవీందర్, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు, విద్యార్థులు, వివిధ సంఘాల బాధ్యులు పాల్గొన్నారు

## ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తున్న ఎస్సై శభాష్

**టేకుమట్ల జూలై 02 ప్రభాత వార్త**

ప్రజలకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలు అందిస్తున్న ఎస్సై సుధాకర్ శభాష్ అని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే ఐపీఎస్ అన్నారు. బుధవారం వార్షిక తనిఖీల్లో భాగంగా టేకుమట్ల పోలీస్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారి సమస్యలుపై ఆరా తీశారు. సాంకేతికంగా ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండి వృత్తి నైపుణ్యం పెంచుకోవాలని సూచించారు. కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలన్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిసరాలు, స్టేషన్‌లోని సిబ్బంది వివరాలు, రికార్డుల నిర్వహణ, స్టేషన్ కేసుల స్థితిగతులు, పోలీస్ స్టేషన్ పరిధిలో నేరాలు జరిగే ప్రాంతాలు, శాంతిభద్రతలు, సంఘ వ్యతిరేక కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# కోరుట్ల వార్త

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన మున్సిపల్ కమిషనర్ రవీందర్

**కోరుట్ల, ప్రభాతవార్త :**



ప్రభుత్వం చేపట్టిన వంద రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా పట్టణంలోని పలు వార్డుల్లో పారిశుద్ధ్య పనులను కమిషనర్ రవీందర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒకసారి వాడి పారేసే సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను వినియోగించొద్దని ప్రజలకు సూచించారు. వానాకాలంలో సీజనల్ వ్యాధుల పట్ల జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. కాలువల్లో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలను జేసీబీతో తొలగించారు. కాలనీల్లో రోడ్ల పక్కన పెరిగిన ముళ్ల పొదలు, పిచ్చి మొక్కలను సిబ్బందిచే తొలగించి శుభ్రం చేయించారు. రోడ్లపై అక్కడక్కడ నిలువ ఉన్న నీరుని తొలగించి భవన నిర్మాణాల నుంచి వచ్చే వ్యర్థాలతో పూడ్చడం జరిగింది. సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని వాడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ రాజేంద్రప్రసాద్, అశోక్, జవాన్లు, వార్డ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పరిశీలన

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామంలో బుధవారం రోజున ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పనులను ఎంపీడీవో ఓదెల రామకృష్ణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ లబ్ధిదారులు నిబంధనల మేరకు వేగవంతంగా ఇండ్లను నిర్మించుకోవా లన్నారు. అనంతరం వన మహోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి గంగజల, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను పరిశీలించిన కలెక్టర్

**నెక్కొండ, జులై 2, ప్రభాతవార్త:**

మండలంలోని సాయిరెడ్డిరపల్లి, రెడ్లవాడ గ్రామాలను బుదవారం జిల్లా కలెక్టర్ డా.సత్యశాదర ఆకస్మికంగా సందర్శించి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పురోగతిని, అంగన్వాడీ కేంద్రాన్ని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ కేంద్రాన్ని పరిశీలించారు. ఈ తనిఖీలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై నాణ్యతను మేస్త్రీలతో మాట్లాడి సామాగ్రి ఎలా వాడుతున్నారు. నాణ్యత పరిమాణాన్ని పాటించి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ మెస్త్రీలకు పలు సూచనలు ఇచ్చారు. అనంతరం రెడ్లవాడ జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించి బోధన, ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని మధ్యాహ్నభోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. సాయిరెడ్డిపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి పిల్లల విద్య బోధన, పాఠశాల పరిసరాలను పరిశీలించారు. రెడ్లవాడ ప్రభుత్వ పల్లె దవాఖాన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రాన్ని సందర్శించి మందుల నిల్వ వైద్య సిబ్బంది, హాజరు, రోగులకు అందుతున్న సేవలను తెలుసుకున్నారు. రెడ్లవాడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కేంద్రాన్ని సందర్శించి రైతులలతో మాట్లాడారు. యూరియా కోసం ఆందోళన చెందకూడదని రైతులు సమయాఉసారం పంట దశలను బట్టి యూరియా కొనుగోలు చేయాలని రైతులకు సూచించారు.

# సీఎం సహాయనిధి కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ గ్రామాలకు చెందిన 99 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 28లక్షల 14వేల రూపాయల విలువగల చెక్కులను 86మంది ఆడబిడ్డలకు కళ్యాణ లక్ష్మీ ్ర పథకం కింద మంజూరైన 86లక్షల 9వేలరూపాయల విలువగల చెక్కులను పొన్నాల గార్డెన్స్ లో లబ్ధిదారులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా నిధులు రైతుల ఖాతాలలో జమ చేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్ల ను మంజూరు చేస్తామని రాష్ట్రంలో అత్యధిక ఇందిరమ్మ ఇండ్ల ను జగిత్యాల నియోజకవర్గానికి మంజూరు అయ్యే విధంగా కృషి చేస్తానన్నారు సన్న బియ్యం ఉచిత కరెంట్ గృహ జ్యోతి ఇందిరమ్మ ఇండ్ల రుణమాఫీ మహిళ సంఘాల ఆర్థిక చేయుత వంటి పథకాలు దేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు రాష్ట్రంలోనే అత్యధిక గోదాం ల నిర్మాణం



జగిత్యాల నియోజకవర్గంలో జరుగుతున్నాయని జాబితా పూర్ లో 12కోట్ల గోదాం ల నిర్మాణం తో రైతులకు లాభ సాటి ధర వచ్చే వరకు నిల్వ చేసుకోవచ్చు అని హమాలీ కూలీలకు చాలా ప్రయోజనం కలుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో శ్రీనివాస్ నక్కల రవీందర్ రెడ్డి బాల ముకుందం నారాయణ రెడ్డి చెరుకు జాన్ మండల ప్రజా ప్రతినిధులు నాయకులు అధికారులు మహిళలు తదితరులు పాల్గొన్నారు

# సైబర్ నేరాల, సైబర్ భద్రత పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



.సైబర్ నేరాలు, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృాక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాలమేరకు సైబర్ నేరాల, సైబర్ భద్రత పై అవగాహన గురించి ప్రతి నెల మొదటి బుధవారం రోజున సైబర్ జాగృాక్త దివాస్ అనే ప్రత్యేక కార్యక్రమం జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్లో పరిధిలో వివిధ పాఠశాలల్లో ఉన్న విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ భద్రత , సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిదిలో సైబర్ నేరాల నివారనే లక్ష ్యం గా విద్యార్థులకు, యువతకు, ప్రజలకు సైబర్ క్రైంపై అవగాహన కల్పించడం జరిగింది. సైబర్ జాగృాక్త దివస్ అనే కార్యక్రమం ద్వారా ఈ రోజు సైబర్ భద్రత తో పాటు ప్రస్తుత మోసాలు,, ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఫైల్ని ఉపయోగించి నకిలీ కస్టమర్ కేర్ మోసాలు, ఎక్కువగా జరుగుతున్నాయని వీటి పైన జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అదేవిధంగా వాట్స్ అప్, ఫేస్బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి సోషల్ మీడియా ను పిల్లలు ఎక్కువ వాడుతున్నారు కాబట్టి వాటిని వాడేటప్పుడు తీసుకోవాల్సి న జాగ్రత్తలను తల్లిదండ్రులు పిల్లలకు సూచించాలి. ఈ యొక్క కార్యక్రమ0 లో నేర్చుకున్న విషయాల్ని ప్రతి ఒక్కరు మిగతా వారికి అవగాహన కల్పించాల్సి ఉంటుందని అన్నారు. ఉపాధ్యాయులు సైతం సైబర్ నేరాల నియంత్రణలో తమవంతు పాత్ర పోషించాల్సి ఉంటుంది. ఆన్లైన్ మోసాలు పెరుగుతున్న నేపథ్యంలో అందరికీ అవగాహన తప్పనిసరి అన్నారు.

# వార్త కథనానికి స్పందన

## ఇంట్లోకి చేరిన మురుగు నీరు

## శీర్షికకు స్పందించిన ఎంపీడీఓ

**సారంగాపూర్ ప్రభాత వార్త:**



వార్త దిన పత్రిక లో ప్రచురితమైన ఇంట్లోకి చేరిన మురుగు నీరు అనే కథనానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి గంగాధర్, ఎంపీవో సలీం అధికారులు స్పందించారు మండలం లో ని నాగునూర్ గ్రామపంచాయతీ పరిదిలో ఎస్సి కాలనీ మెయిన్ రోడ్డు ప్రక్కకి సౌడ మల్ల రాజలింగం, లక్ష్మి ్ర ఇల్లు వర్షం నీరుతో వాగును తలపిస్తుంది గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా ఇంటిదగ్గర వర్షపు నీరు నిలువ ఉండిపోయి మోకాళ్ళ లోతు వ్యర్థపు నీరు వచ్చి చేరింది. చెరడంవలన వారు బైటకు



వెళ్ళలేని దుస్థితి లో బిక్కు బిక్కు మంటూ ఇంటిలో ఉండవలసిన పరిస్థితి లేదన్నారు ఇంటి ముందు ఊరికి సంబదించిన మురుగు కాలువ నీరు, నిలువ ఉన్న వర్షంతో పాటు మురుగు నీరు చేరుట వలన విషజ్యరాలు మలెరియ డెంగ్యూ బారిన పడే ప్రమాదం ఉంది. కోంత మంది వర్షం నీళ్ళు వేళ్ళ కుండా కాల్వర్ట్ కు అడ్డు కట్ట వేయడం, వారినిఅడ్డుగ ఉన్న వాటిని తోలగించమని వెడుకున్న కానీ తోలగించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీని గురించి గతం లో ఎన్నిసార్లు ప్రజాప్రతినుదులు, గ్రామ పంచాయతీ అధికారుల కు చెప్పిన పట్టించుకున్న నాథుడే లేరన్నారు ఈ సమస్యకు తగిన పరిష్కారాన్ని చూపాలని అన్నారు. అనే కథనం బుధవారం వార్త దిన పత్రిక లో ప్రచురితమైంది దీనితో ఎంపీడీఓ గంగాధర్ ఆదేశాల మేరకు, ఎంపీవో సలీం, పంచాయతీ కార్యదర్శి అధికారులు స్పందించి అక్కడికి వెళ్లి జేసీబీ సహాయం తొ కాలువ చేసి కల్వర్ట్ గుండా నీరు, మురుగు నీరు వెళ్ళేటట్లు చేసారు

# కాసం ఫ్యాషన్ షాపింగు మాల్‌ను ప్రారంబించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణంలోని రాంబజార్ రోడ్ లో కాసం ఫ్యాషన్ షాపింగు మాల్ బుధవారం మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రారంభించారు. షాపింగ్ మాల్ యాజమాన్యం కొత్త మోహన్ కుటుంబ సభ్యులకు ఈ సందర్భంగా జీవన్ రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ గాజుల రాజేందర్, మునిందర్ , కాంగ్రెస్ నాయకులు కమా టల శ్రీనివాస్ , జిల్లా గంగాధర్ , ప్రకాష్ యువజన నాయకులు రఘువీర్ గౌడ్ , గుండ మధు , తదితర నాయకులు పాల్గొన్నారు.



# జగిత్యాల వార్త



# సీనియర్ సిటీజేన్లకు ప్రభుత్వం అండ

## జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

**జగిత్యాల టౌన్ ప్రభాత వార్త:**



సీనియర్ సిటీజేన్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం అండగా ఉన్నదని ,వారి సమస్యల పరిష్కారానికి తాను ఏళ్ళవేళలా తోడ్పాటు అందిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం పొన్నాల గార్డెన్స్ లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యేను సన్మానించి, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటీజేన్స్ కోసం డే కేర్ సెంటర్ మంజూరు చేయించినందుకు కృతజ్ఞతలు తెలిపారు..అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష ్మన్ కుమార్ దృష్టికి తీసుకెళ్లి మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు..జిల్లాలో సీనియర్ సిటీజేన్స్ కేసులను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ ఆధ్వర్యంలో సత్వరం పరిష్కరిస్తున్న జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ ను ,సీనియర్ సిటీజేన్స్ జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ తదితర సంఘ ప్రతినిధులను ఎమ్మెల్యే అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటీజేన్స్ రాష్ట్ర కార్యదర్శి,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం,ఉపాధ్యక్షుడు పి.హన్మంత రెడ్డి,నాయకులు దిండిగాల విఠల్, ఎం.డి.యాకూబ్, బత్తుల శంకర్,నాయిని సంజీవ రావు, ఎం.డి.ఇక్బాల్,పబ్బా శివానందం,వొజ్జల బుచ్చిరెడ్డి,బి.రాజేశ్వర్,కే.సత్యనారాయణ, కరుణ,విజయ లక్ష్మీ ్ర,తదితరులు పాల్గొన్నారు.

# ఇజ్రాయిల్ నుంచి ఇండియాకు చేరనున్న మృతదేహం

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**



జగిత్యాల పట్టణానికి చెందిన రేవెల్ల రవీందర్ గౌడ్ (57) ఈ నెల 16న ఇజ్రాయిల్‌లో గుండె సంబంధిత అనారోగ్యంతో మరణించారు. అదే సమయంలో ఇజ్రాయిల్ ఇరాన్ మధ్య ఉద్రిక్తతలు కొనసాగుతున్న నేపథ్యంలో ఆయన మృతదేహాన్ని స్వదేశానికి తరలించే ప్రక్రియలో అవరోధాలు ఏర్పడ్డాయి. మృతదేహాన్ని స్వదేశానికి తరలించే పనిలో తెలంగాణ ప్రభుత్వం, కేంద్ర విదేశాంగ శాఖ సహాయంతో వేగంగా చర్యలు తీసుకున్నారు మాజీ మంత్రి గోడిశెల రాజేశం గౌడ్, తెలంగాణ ప్రభుత్వ నియమిత ఎన్నారై అడ్వయిజరీ కమిటీ వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి లు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఇజ్రాయిల్ లోని ఇండియన్ ఎంబసీతో సంప్రదింపులు జరపడం, ఇజ్రాయిల్ లోని తెలంగాణ అసోసియేషన్ అధ్యక్షులు సోమ రవి సమన్వయంతో మృతదేహం తరలింపు ప్రక్రియ వేగవంతం అయ్యింది. ఈసందర్భంగా బాధిత కుటుంబ సభ్యు లు రాజేశం గౌడ్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ చేసారు.

# బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు రామ్ చందర్రావు శుభాకాంక్షలు తెలిపిన పన్నీరు నరేందర్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

నూతనంగా ఎన్నికైన భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు ను బుధవారం వారీ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి శాలువాతో సన్మానం చేసి బిజెపి ఎన్నారై సెల్ గల్ఫ్ మిడిల్ ఈస్ట్ కన్వీనర్ పన్నీరు నరేందర్, ఆధ్వర్యంలో ..యావత్ గల్ఫ్ బిజెపి కార్య కర్తల పక్షాన శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాతో పాటు మాజీ డి ప్యూటీ కమర్షియల్ టాక్స్ కమిషనర్ కే. మధుకర్ రెడ్డి అన్న, ఎన్నారై సెల్ నాయకుడు,అంజి గంగాధర పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు.



# అయ్యప్ప అలయంలో ఉత్తర నక్షత్ర వేడుకలు

## అయ్యప్ప స్వామి కీ పంచామృతలతో అభిషేకాలు


మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి పట్టణంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో బుధవారం అయ్యప్పస్వామి జన్మనక్షత్రం ఉత్తర నక్షత్రం సందర్భంగా స్వామి వారి అలయం లో ఉదయం నుండి భక్తులు పదేనిమిది, యాభై ఒక్కటి, నూట ఎనిమిది ప్రదక్షి ణ లు చేశారు. అనతరం అర్చకులు అశోక్ శర్మ,శుక్ల సాగర్ శర్మల అధ్వర్యం లో అయ్యప్ప స్వామి వారికి పంచామృతలతో అభిషేకం, అష్టోతర పుజలు నిర్వహించారు. అనతరం భక్తులకు తీర్థ ప్రసాధ వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు దొమ్మటీ ప్రవీణ్, ఉపాధ్యక్షులు అంకతి భరత్ కుమార్, కోశాధికారి బండారి మారుతి, కార్యదర్శి చిలమంతుల శివ,చిట్యల నరేష్, నరేందర్,గంగ శ్రీనివాస్, మెత్కురి సత్యనారాయణ గౌడ్,భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూ ఆర్ కోడ్‌తో క్యూలో ఉండాల్సిన పనిలేదు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:




సహజంగా ఆసుపత్రిలో వైద్య సేవలు పొందడం కోసం లైన్ లో వేచి ఉండి ఓపి స్లిప్పు తీసుకున్న తర్వాత వైద్యులు పరీక్షలు నిర్వహిస్తారని, కానీ క్యూలో నిలబడకుండా ఆన్ లైన్ ద్వారా క్యూ ఆర్ కోడ్ తో ఓపి స్లిప్పు పొందవచ్చని హుజురాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపరింటెంట్ డాక్టర్ నల్ల నారాయణ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మాట్లాడుతూ వైద్య సేవలు పొందడం కోసం వచ్చే ప్రజలు తమ స్మార్ట్ ఫోన్ లో అభ యాప్ ను ప్లే స్టోర్ ద్వారా డౌన్ లోడ్ చేసుకోవాలని, అందులో నుండి తమ వివరాలను నమోదు చేసి దానిని ఆసుపత్రిలో చూపితే ఓపి స్లిప్పు వస్తుందని అన్నారు. దీని వల్ల క్యూ లైన్ పెద్దగా ఉన్నప్పుడు లైన్ లో నిల్చోవలసిన అవసరం ఉండదని, వేగంగా వైద్య సేవలు పొందవచ్చని అన్నారు. ఆసుపత్రిలో దీనికి సంబంధించిన ఫ్లెక్సీ ఏర్పాటు చేశామని, దానిపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేయడం ద్వారా సేవలను పొందవచ్చు అని అన్నారు. మొదట క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి తర్వాత మీ వివరాలను అందులో నమోదు చేయాలని, మొత్తం వివరాలు నమోదు కాగానే మీకు టోకెన్ నెంబర్ వస్తుందని, టోకెన్ నెంబర్ ను కౌంటర్ లో చూపితే ఓపి స్లిప్పు వస్తుందని ఆయన తెలిపారు. దీనిని ప్రజలు వినియోగించుకోవాలని ఆయన అన్నారు.

# పక్కాగా ఆన్‌లైన్ జీరో పర్మిట్ విధానం అమలు

## - టీజీఎండీసీ ద్వారానే ఇసుక కొనుగోలు

## - జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

జిల్లాలో ఆన్‌లైన్ జీరో పర్మిట్ సిస్టమ్‌ని పక్కాగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అన్నారు.బుధవారం కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో ఇసుక, కంకర, తదితర ఖనిజ వనరులకు సంబంధించి ఆన్లైన్ జీరోపర్మిట్ సిస్టం, టీజీ ఎండిసి ద్వారా ఇసుక అనుమతులు తీసుకునే విధానంపై మైనింగ్, టీజీ ఎండిసి, ఇరిగేషన్ పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులతో కలెక్టర్ సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణాపైన ప్రభుత్వం కట్టు దిట్టమైన చర్యలు తీసుకుంటున్నదని తెలిపారు

# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న జువ్వడి కృష్ణారావు

మల్లాపూర్,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం గుండంపెల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు బుధవారం పాల్గొన్నారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులు స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్దిదారులతో కలిసి నిర్వహించిన ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఇల్ల నిర్మాణము వెంటనే పూర్తి చేయాలని నిర్మాణ సమయంలో బిల్లుల కోసం ఎవరికి లంచాలు ఇవ్వకూడదని ఎవరైనాఅవినీతి కి పాల్పడిన పక్షంలో 9440152929 ఫోన్ చేయాలని అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో ఏ ఎం సి చైర్ పర్స న్ అంతడుపుల పుష్పలత నర్సయ్య, కాంగ్రెస్ పార్టీగ్రామ శాఖ అధ్యక్షులు తిరుపతి,జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు వై .జలపతి రెడ్డి, మాజీ సర్పంచులు మామిడి లక్ష్మారెడ్డి, దేవయ్య, స్థానిక నాయకులు నరసయ్య, అంతడుపుల గంగాధర్, తదితరులు పాల్గొన్నారు.

# గంగ్రపల్లిలో మహంకాళి అమ్మవారికి ప్రత్యేక పూజలు

జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:

జమ్మికుంట మండలంలోని గంగ్రపల్లి గ్రామంలో బుధవారం గ్రామస్తులు,



భక్తులు మహంకాళీ అమ్మ వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు సమర్పించారు. గ్రామ ప్రజలపై అమ్మవారి దీవెనలు ఉండాలని, వర్షాలు మంచిగా పడాలని, పంటలు మంచిగా పండి అధిక రాబడులు రావాలని, రైతులు సంతోషముగా ఉండాలని గ్రామ ప్రజలు అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఫిజికల్ డైరెక్టర్ శంకరయ్య సేవలు చిరస్మరణీయం

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



తన 35 ఏళ్ల పదవి కాలంలో ఉద్యోగాన్ని ఉద్యమంగా పని చేసి ఎందరో క్రీడాకారుల జీవితాలలో వెలుగు నింపి ఉన్నత స్థాయికి ఎదిగే విధంగా నైపుణ్యతను నేర్పించి సమాజంలో సగర్వంగా ప్రతికేలా తీర్చిదిద్దిన గొప్ప వ్యాయామ ఉపాధ్యాయుడు కొండపాక శంకరయ్య అని జాతీయ కబడ్డీ క్రీడాకారిణీలు ఎల్లూరి సరస్వతి, హిమ బిందు అన్నారు. ఇటీవల హన్మకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం గోపాల్‌పూర్ గ్రామం జడ్‌పిహెచ్‌ఎస్ లో 1995-1996 ఎస్ఎస్‌సి పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించగా ఆయన పాల్గొన్నారని, ఇంతలోనే మృతి చెందడం అత్యంత బాధాకరం అని అన్నారు.

# మెట్‌పల్లి వార్త

# ఘనంగా త్రిశక్తి ఆలయ వార్షికోత్సవ వేడుకలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:





పట్టణంలోని త్రిశక్తి ఆలయ చతుర్థి వార్షికోత్స వ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు ధ్యావన పెల్లి రాజారాం ఆధ్వర్యంలో ,వేద పండితులు విధుమౌళి శర్మ వేదమంత్రాలతో ఉదయము పుణ్యవచనము, కళాషలా తో అభిషేకము, పూర్ణాహుతి ,కుంబాభిషేకం ,ప్రత్యేక పూజలు ఘనంగా నిర్వహించారు. త్రిశక్తి ఆలయ వార్షికోత్స వ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.అనంతరం అన్న ప్రసాద వితరణ కార్యక్రమం ఏర్పాటు చేసారు.ఈకార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బెతు భాస్కర్, గుజ్జేటి శ్రీనివాస్, ఉడుత శ్రీనివాస్, వద్దేపల్లి చిన్నయ్య, సముద్రాల భానుమూర్తి, ఆడెపు రమణ ,తోట ప్రసాద్, అన్నం నాగరాజు, దేవనపల్లి గణేష్ , వద్దేపల్లి శివ, లక్ష్మణ్, సురేష్, దుర్గ ప్రసాద్ ,యామ రఘు, దేవనపల్లి కార్తీక్ సాయి, గురుడు హన్మాండ్లు, గుంటుక ప్రవీణ్,వాసం నరేష్,ఆలయ కమిటీ నిర్వాహకులు,తదితరులు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో రహదారుల శుభ్రతకు చర్యలు

◆మున్సిపల్ కమిషనర్ మోహన్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

వర్షాకాలంలో పట్టణంలో రహదారుల శుభ్రతకు చర్యలు చేపడుతున్నామని,రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పారిశుద్ధ్య పనులు నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు.ఒక మార్పు అభివృద్ధికి మలుపు అనే నినాదంతో 100 రోజుల ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం మెట్ పల్లి మున్సిపాలిటీ పరిధి లోని ఆర పేట వద్ద మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే మారుతి నగర్ శివారులో నేషనల్ హైవే రోడ్లపై పిచ్చి గడ్డి పెరిగిపోయి నందున ఆ గడ్డిని దోజర్ ద్వారా తీయించడంతో పాటు,వెలుల్ల వైపు రహదారిలో మెయిన్ డ్రెయిన్ నుండి వర్షపు నీరు పోవటానికి పైపులు వేయించడం జరిగిందని కమిషనర్ తెలిపారు.ఈసందర్భంగా కమిషనర్ మోహన్ మాట్లాడుతూ..పట్టణ ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని మీ పరిసరాల్లో వర్షం నీరు ఆగకుండా చూసుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో సానిటరీ రెస్పెక్టర్ రత్నాకర్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, జూనియర్ అసిస్టెంట్ విజయ్, ముజీబ్ ,ఎండి నిజాం, అశోక్, నరేష్ ,తదితరులు పాల్గొన్నారు.



సిరిసిల్ల వార్త

## అభివృద్ధి కార్యక్రమలపై అవగాహనా కలిగివుండాలి

వీర్నపల్లి ప్రభాత వార్త:

ప్రధాన మంత్రి ధర్తి ఆబా జన్ భగీరధి అభియాన్ జాతీయ గ్రామీణ ఉత్కర్ష్ యోజన కార్యక్రమంలో భాగంగా బుధవారం రోజు జవహర్ లాల్ నాయక్ తండా గ్రామ పంచాయతీ ఆవరణలో గ్రామ సభ నిర్వహించడం జరిగింది ఇట్టి గ్రామ సభలో గ్రామ పంచాయతీ ప్రత్యేకాధికారి ఎస్ అనిల్ కుమార్ కార్యదర్శి ప్రవీణ్ డిస్ట్రిక్ట్ ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ అధికారి శ్యామల, ఇంచార్జి ఎమ్మార్వో ముక్తార్ పాషా, ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్, సెర్ప్ ఏపీఎం నర్సయ్య, అగ్రికల్చర్ ఆఫీసర్ కొత్తపల్లి జయ, ఎ ఎం సి చైర్మన్ లకావత్ రాములు నాయక్, గర్జనపల్లి సెక్టర్ ఎ ఇ ఓ వెంకటరమణ, ఫారెస్ట్ బిట్ ఆఫీస్ వేణు, స్కూల్ హెచ్చ్ ఎం తిరుపతి జాదవ్, మాలోతు కావేరి, అంగన్వాడీ టీచర్ రమాదేవి, ఎ ఎన్ ఎం మంజుల, ఆశా కార్యకర్తలు టి జి బి మేనేజర్, ఆధార్ సర్వీసెస్ కోసం శ్యామ్, డైరెక్టర్ రాజేందర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు మోహన్ లాల్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఇట్టి గ్రామ సభలో 17 కేంద్ర ప్రభుత్వ శాఖల అధికారుల భాగస్వామ్యనికి సంబంధించిన అధికారులు కేంద్ర ప్రభుత్వం అందించే 25 అభివృద్ధి కార్యక్రమలు అలాగే కేంద్ర ప్రభుత్వ సేవలను గిరిజన ప్రజలకు వివరించి అవహగాహా కల్గించడం జరిగింది



## నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త

..జిల్లాలో నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. తంగళ్ళపల్లి మండలం దేశాయిపల్లి కొత్తచెరువు, కట్ట పరిసరాలను బుధవారం ఉదయం కలెక్టర్ సందీప్ కుమార్ ఝా పరిశీలించారు. స్థానిక నక్కవాగు నుంచి దేశాయిపల్లి కొత్తచెరువులోకి వచ్చే ఫీడర్ చానల్ లో డీ సిల్టింగ్ పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. నీటి వనరుల సంరక్షణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ పర్యటనలో డిస్ట్రిక్ట్ ఇరిగేషన్ ఆఫీసర్ కిషోర్, డివిజన్7 ఈ.ఈ. ప్రశాంత్, డీ.ఈ.ఈ. సత్యనారాయణ, సాగర్ తదితరులు ఉన్నారు.



## రోడ్డుపై గుంతలు పూడ్చివేత

వీర్నపల్లి ప్రభాత వార్త:



మండల కేంద్రంలోని ఎస్సార్ పెట్రోల్ పంపు వద్ద గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షపు నీటికి రోడ్డుపై గుంతలు ఏర్పడి వాహన రాకపోకలకు ఇబ్బంది కరంగా మారడంతో మండల ఎంపిడిఓ అబ్దుల్ వాజీద్ ఆదేశాలతో గ్రామపంచాయతీ కార్యదర్శి తిరుపతి మొరం పోయించి గుంతలు పుడపించడం జరిగింది, ఈ సందర్బంగా పంచాయతీ కార్యదర్శి మాట్లాడుతూ రోడ్డుపై ఉన్న మిగిలిన గుంతలు కూడా పూడ్చి ప్రయాణికుల రాకపోకలకు ఇబ్బంది కలుగకుండా చూస్తామని అన్నారు

# సెస్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ తో పాటు మెరుగైన సేవలను అందించడం జరుగుతుందని సెస్ చైర్మన్ చిక్కాల రామారావు అన్నారు. బుధవారం సెస్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చైర్మన్ చిక్కాల రామారావు మాట్లాడుతూ పరిధిలో మరింత మెరుగైన సేవలు అందించడం కోసం 15 సబ్ స్టేషన్లు అవసరం ఉన్నాయన్నారు . 14 కోట్ల డివిడెంట్ నుండి 22 కోట్ల వరకు తీసుకురావడం జరిగిందన్నారు. సెస్ పరిధిలో 265 గ్రామాలకు విద్యుత్ సరఫరా అందించడం జరుగుతుందన్నారు. 265 గ్రామాలకు సరైన సిబ్బంది లేక కొంతమేర ఇబ్బందులు కలుగుతున్నాయి అన్నారు. లైన్ లాస్ ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. సిరిసిల్ల పరిధిలో అధిక లోడ్ భారం ఉన్నందున మూడు సబ్స్టేషన్ ఏర్పరచుకోవడం కొరకు ప్రభుత్వానికి నివేదిక పంపించడం జరిగిందన్నారు. శాంతినగర్ సబ్స్టేషన్ నిర్మాణంకు స్థలం చూపించిన ప్రభుత్వం కేటాయించడం లేదన్నారు . ఎస్ ఎస్ ఐ యూనిట్ సోదరులందరికీ నేను మీ వాడిని పరాయి వాడిని కాదన్నారు. గత ఈఆర్సీలో 10 హెచ్ పి ఉండగా 30 హెచ్ పి లను కోరడం జరిగిందన్నారు. 25 హెచ్ పి లు ఆమోదం తెలపడం జరిగిందన్నారు. మరిన్ని సేవలు పొందడం కోసం నేను మీరు ప్రభుత్వంతో పోరాడుదాం అన్నారు. పారదర్శకమైన సేవలను అందించడమే లక్ష్యంగా పాలకవర్గం పనిచేయడం జరుగుతుందన్నారు. సెస్ లో అవినీతికి తావు చోటు లేదన్నారు. వినియోదారులందరికీ నాణ్యమైన విద్యుత్తు అందించడమే జరుగుతుందన్నారు. సెస్ పరిధిలోని ఇండస్ట్రియల్ , కమర్షియల్ , డొమెస్టిక్ వినియోగదారులందరికీ ఇబ్బందులకు కలగకుండా పాలకవర్గం చర్యలు తీసుకుంటుందన్నారు . ఈ సమావేశంలో టౌన్ 2 డైరెక్టర్ దారుణం లక్ష్మీ ్మనారాయణ తదితరులు పాల్గొన్నారు



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బ్యాగుల వితరణ

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



బాలాజీ నగర్ లయన్స్ క్లబ్ వారు బుధవారం విద్యార్థులకు బ్యాగులను అందించారు. దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కందికట్కూరు ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు 15 వేల రూపాయల విలువ గల పుస్తకాల బ్యాగులను వితరణ చేశారు. అంతే కాకుండా అదే గ్రామములో ఉన్న జిల్లా పరిషత్ పాఠశాల 90 విద్యార్థులకు ఆనందరావు ఫౌండేషన్ చైర్మన్ వెంకటేశ్వర రావు క్రీడా దుస్తులు అందించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డి మరియు ఉపాధ్యాయులు ప్రవీణ్ సుల్తానా, మల్లారెడ్డి, శంకరయ్య, అనువోజు రాజు, లయన్స్ క్లబ్ ప్రతినిధులు రవీందర్ రెడ్డి, బద్దం మల్లారెడ్డి, ఉపాధ్యాయులు జైపాల్ రెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆదర్శ ఇల్లుకు బిల్లు మంజూరి

ఇల్లంతకుంట, ప్రభాతవార్త.

మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఇందిరమ్మ ఆదర్శ ఇల్లు నిర్మించిన మచ్చ బాబుకు 2 లక్షల రూపాయల చెక్కును బుధవారం అందించారు. స్థానిక ఎమ్మెల్యే కవ్వంపెల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు చెక్కు అందించారు. ఈ కార్యక్రమములో ఎ ఎం సి వైస్ చైర్మన్ ప్రసాద్, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, బెజ్జంకి మాజీ ఏ.ఎం. సి చైర్మన్ అక్కెరవేని పోచయ్య, బాలరాజు, రాజు పాల్గొన్నారు.

## రోడ్డెక్కిన డిగ్రీ కాలేజీ గురుకుల విద్యార్థినులు

### మెటీరియల్స్ ఫ్యాకల్టీ లేదంటూ ఆందోళన.

తంగళ్ళపల్లి ప్రభాతవార్త.

.తంగళ్లపల్లి మండలంలోని తెలంగాణ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్సీయల్ డిగ్రీ కాలేజీ గురుకుల విద్యార్థినులు రోడ్డు ఎక్కారు. ఫ్యాకల్టీ మెటీరియల్స్ లేవంటూ మండలంలోని సిరిసిల్ల సిద్దిపేట ప్రధాన రహదారి పై సుమారు గంటసేపు బైఠాయించి ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు మాట్లాడుతూ వెంటనే మెటీరియల్స్ ఫ్యాకల్టీని కేటాయించాలని డిమాండ్ చేశారు. సంఘటన స్థలానికి పోలీసులు, రెవిన్యూ అధికారులు చేరుకొని రెండు రోజుల్లో సమస్యను తీరుస్తామని విద్యార్థినిలకు హామీ ఇవ్వడంతో తిరిగి కాలేజీ కి వెళ్లిపోయారు. దీంతో సమస్య సద్దుమణిగింది.

## యువత చెడు వ్యసనాల బారిన పడకూడదు

ఇల్లంతకుంట ప్రభాతవార్త.

చెడు వ్యసనాలకు అలవాటు కాకూడదని స్థానిక ఎస్ ఐ సిరిసిల్ల అశోక్ పేర్కొన్నారు. మండలములోని అనంతారం గ్రామములో పోలీసుల ఆధ్వర్యంలో మీకోసం కార్య క్రమములో బుధవారం ఆయన మాట్లాడారు. పిల్లలు చెడు దారిన పడకుండా చూడవలసిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని అన్నారు. గంజాయి మత్తు పై, చెడు వ్యసనాలపై అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల చాలా జాగ్రత్తగా ఉండాలని, తెలియని వారు ఫోన్ చేసి ఓటిపిలు అడిగితే చెప్పొద్దని ఆయన సూచించారు. మైనర్లకు బైకులు ఇవ్వద్దని ,డ్రైవింగ్ లైసెన్స్ ఉన్నవారే ద్విచక్రవాహనాలు నడపాలని సూచించారు. హెల్మెట్ తప్పని సరిగా ధరించి ద్విచక్ర వాహనాన్ని నడపాలని ఆయన తెలిపారు. మద్యం మత్తులో వాహనాలు నడిపితే తగిన చర్యలు ఉంటాయని , బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించడం నేరమని ఎస్సై తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పోలీస్ కానిస్టేబుల్ వెల్మ శ్రీకాంత్ రెడ్డి, మధు తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిపేటలో నూతన ట్రాన్స్ఫార్మర్ ప్రారంభం

గంభీరావుపేట,ప్రభాతవార్త.

మండలం మల్లారెడ్డిపేట గ్రామంలో లో వోల్టేజ్ నివారణకు బుధవారము నూతన ట్రాన్స్ఫర్మర్ ను సెస్ డైరెక్టర్ గౌరనేని నారాయణరావు ప్రారంభించారు. వ్యవసాయ భూములు వద్ద లో వోల్టేజ్ మూలంగా అనేక ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతుల విజ్ఞప్తి మేరకు రూ.5.60 లక్షలతో 100 కె.వి ట్రాన్స్ఫర్ ను ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో సెస్ ఏఈ ఆనంద్ కుమార్ తోపాటు సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## మండల యాదవ సంఘం అధ్యక్ష పదవికి నామినేషన్ దాఖలు చేసిన బండి దేవేందర్ యాదవ్

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.

.తంగళ్ళపల్లి మండల యాదవ సంఘం అధ్యక్ష పదవికి ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో మండల యాదవ కుల బాంధవులతో యాదవ సంఘం కార్యాలయంలో బండి దేవేందర్ యాదవ్ నామినేషన్ వేసారు. ఈ సందర్భంగా బండి దేవేందర్ యాదవ్ మాట్లాడుతూ యాదవుల ఐక్యతకు, అభివృద్ధికి, బలోపేతానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా, మండల నాయకులు, అన్ని గ్రామాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు..



# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

- సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులకు గురి చేస్తే రౌడీషీట్స్ ఓపెన్ చేయండి
- రానున్న వర్షాల దృష్ట ప్రజలను అప్రమత్తం చేయాలి
- రాబోవు లోకల్ బాడీ ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి
- రోడ్డు ప్రమాదాలు నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

**జగిత్యాల బ్యూరో, ప్రభాతవార్త:**

సమర్థవంతమైన పోలీసు వ్యవస్థతోనే శాంతి భద్రతల వ్యవస్థ పటిష్టంగా ఉంటాయని సమస్యలను క్షేత్ర స్థాయిలో గుర్తించి ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించే విధంగా పోలీస్ అధికారులు,సిబ్బంది కృషి చేయాలని జిల్లా ఎస్పి అశోక్‌కుమార్ సూచించారు. మంగళ వారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం లో నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. గత నెలలో జరిగిన నేరాలపై చర్చించి పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ పెండింగ్ కేసులను త్వరితంగా పరిష్కరిస్తూ పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించడానికి ప్రణాళిక ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్ కేసులలో ప్లాన్ ఆఫ్ యాక్షన్, ఎస్ఒపి ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి కేసులు ఛేదించాలని సూచించారు. ప్రాసిక్యూషన్ లో భాగంగా కోర్టు వారు జారిచేసిన నాన్ బెయి లబుల్ వారెంట్లను నిందితులపై లేదా తప్పించు కుని తిరుగుతున్న నేరస్తులపై అమలువ రచడం ద్వార కేసు విచారణ విజయవంతంగా పూర్తి అయి సకాలంలో బాధితులకు న్యాయం జరుగు టకు ఆస్కారం వుంటుంది అన్నారు. నేరాలను నియంత్రణ లో సీసీ కెమెరాలు చాలా ముఖ్య పాత్ర ఉందని సీసీ కెమెరాల పనితీరును ప్రతిరోజూ చెక్ చేసుకోవాలని, పనిచేయని సీసీ





కెమెరాల గుర్తించి రిపేర్ చేయించాలని సూచిం చారు. రాబోవు రోజులో కురిసే వర్షాల దృష్ట్యా ప్రజలకు ఏవిధమైన ఇబ్బందులు లేకుండా ప్రణాళికా బద్దంగా పని చేయాలని అన్నారు. వర్షాల ప్రభావం, వరద పరిస్థితిలో తీసుకోవా ల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై ప్రజలను ఎప్పటికప్పుడు చైతన్య పర్చాలని సూచించారు. జిల్లాల, రాష్ట్ర సరిహద్దుల నుండి వచ్చే గంజా యి సరఫరా చేసే మూలాలను, కీలక వ్యక్తులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేసి అక్రమ రవాణా పకడ్బందీగా నియంత్రిం చాలన్నారు. దొంగతనాల నివారణకు ప్రతి సర్కిల్ పరిధిలో ఒక స్పెషల్ టీం ను నియమించి వాటి నివారణకు కృషి చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రతి రోజూ డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ లు,వాహన తనిఖీలు నిర్వహించాలని అన్నారు.త్వరలో లోకల్ బాడీ ఎన్నికలు జరిగే అవకాశం ఉన్నందును అధికారులు,సిబ్బంది సన్నద్ధంగా ఉండాలి పకడ్బంది గా పని చేయాలని, గ్రామాలలో జరిగే శాంతి భద్రతల అంశాలను ముందస్తు సంచారం సేకరించి సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**గణేష్ ఉత్సవాలు విగ్రహా తయారీ కేంద్రాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలి**

గణేశ్ ఉత్సవాలకు సంబంధించిన విగ్రహా తయారీ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండ చూడాలని, విగ్రహాలు తయారు చేసే క్రమంలో లేదా వాటిని తరలించే క్రమంలో జరిగే ప్రమాదాల గురించి తయారీ దారులకు అవగాహన కల్పించాలని అదేవిధంగా సంబంధిత విద్యుత్ శాఖ వారితో సమావేశం చేసుకుంటూ ప్రమాదాలు జరగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**రౌడీ షీటర్స్,హిస్టరీ షీటర్స్ లపై నిరంతర పర్యవేక్షణ**

పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల కదలికలపై ఎప్పటికప్పుడు నిఘా ఉంచాలని అన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తూ సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కొత్తగా రౌడీషీట్స్ తెరవాలని ఆదేశించా రు.అర్ధరాత్రి రోడ్లపై అనవసరంగా తిరుగుతూ అసాంఘిక చట్ట వ్యతిరేక పనులు చేస్తున్న వారే లక్ష్యంగా ముమ్మర తనిఖీలు నిర్వహించాలని సూచించారు.

**రోడ్డు ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకోవాలి**

జిల్లా నందు రోడ్డు ప్రమాదాల నివారణ కు ఏ విధమైన చర్యలను తీసుకోవడం వలన ప్రమాదా లు తగ్గుతాయో అధికారులతో చర్చించారు. రోడ్డు ప్రమాదం జరిగిన ప్రదేశాని సంబదిత అధికారులు కలిసి విజిట్ చేయాలనీ, ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో, డిఎస్పిలు వెంకటరమణ,రఘు చంధర్, రాముల,డి సి ఆర్ బి, ఎస్ బి, ఐ టి కోర్,సిసిఎస్,ఐటికోర్ ఇన్స్పెక్టర్ లు శ్రీనివాస్, ఆరిఫ్అలీఖాన్,రఫీక్‌ఖాన్,శ్రీనివాస్ఆర్.ఐ లుకిరణ్ కుమార్,వేణు సి.ఐలు, సుధాకర్, కరుణాకర్, రామ్‌నరసింహారెడ్డి,రవి,సురేష్ ,ఎస్.ఐ లు, డి సి అర్ బి,ఐటీ కోర్ సిబ్బంది పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నాణ్యతతో త్వరగా పూర్తి చేయాలి : ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

అభివృద్ధి పనులు నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల పట్టణ29,30,31 ,3,6 8 వార్డుల్లో బుధవారం 80 లక్షలతో నూతనంగా నిర్మించనున్న సిసి రోడ్డు అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ 44 వ వార్డులో 35 లక్షలతో వేస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. 30,8వార్డులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. పట్టణంలో అన్ని ఆలయా లు,మజీద్,చర్చిలకు నిధులు మంజూరు చేయటం జరిగింది.పట్టణం పచ్చదనం, పారిశుధ్యం ప్రజల



సహకారం అవసరం.జగిత్యాల పట్టణ అభివృద్ధి కోసం రాజకీయాలకు అతీతంగా కృషి చేస్తా తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత 140 కోట్ల నిధులు పట్టణ అభివృద్ధికి మంజూరు చేయటం జరిగింది.నూతనంగా జగిత్యాల పట్టణ అభివృద్ధికి 50 కోట్ల ను మంజూరు చేసిన ముఖ్యమంత్రి గారికి ప్రజల పక్షాన ధన్యవాదాలు ప్రజలు లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి. భవిష్యత్ అవసరాల, తరాల కోసం ఆలోచన చేయాలి..రాష్ట్రంలో ఎక్కడాలేని విదంగా 4520 డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం డబల్ బెడ్ రూం ఇండ్ల కు మౌలిక సదుపాయాల కల్పన కు కృషి చేస్తున్నాననిఅన్నారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం అన్నారు ఎమ్మెల్యే.ఈకార్యక్రమంలో కమిషనర్ స్పందన, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూ షణం,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, ఆడువాల లక్ష్మణ్, అబ్దుల్ ఖాదర్ ముజాహిద్, డి ఈ వరుణ్, ఏ ఈ లు శరన్,అనిల్, నాయకులు క్యాదాసు నాగయ్యా,దుమల రాజ్ కుమార్, పంబల రాము ,ఖాజిం అలీ,కొలగాని ప్రేమలత సత్యం,వరనాసి మల్లవ్వ తిరుమలయ్య,రంగు మహేష్, ఒరుగంటి ప్రభాకర్ రావు, మహేందర్ రావు, ఈశ్వర్, మున్సిపల్ సిబ్బంది, మాజీ కౌన్సిలర్ లు నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలి : జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

**తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:**

విద్యాలయాల్లో విద్యార్థులకు సరైన బోధన అందించాలని జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ తంగళ్ళపల్లి మండలం పద్మనగర్ సమీపంలోని కేంద్రీయ విద్యాలయమును ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ విద్యాలయం లోని ప్రతి తరగతి గదిని తిరిగి పరిశీలించి 9వ తరగతి విద్యార్థులకు సంస్కృతం, హిందీ పాఠాలు చదివించారు. ఇందులో కొంతమంది విద్యార్థులు



సంస్కృత పాఠాలను చదవలేకపోవడం గమనిం చారు. 10వ తరగతి విద్యార్థులకు మ్యాథ్స్ సబ్జెక్టులో లెక్కలు ఇచ్చి వారితో చేపించారు. 7వ తరగతి విద్యార్థులకు ఇంగ్లీష్, 8వ తరగతి విద్యార్థులకు సోషల్ బోధించారు. ప్రశ్నలు అడిగి వారి నుండి సమాధానాలు రాబట్టారు. కేంద్రీయ విద్యాలయంలో విద్యాబోధన దేశం మొత్తం ఒకే విధంగా ఉంటుందని పోటీ పరీక్షలకు ఎక్కువ మంది విద్యార్థులు హాజరవుతున్నందున ప్రతి సబ్జెక్టులో విద్యార్థులు అత్యున్నతమైన విద్యాభ్యాసన చేయాలని సూచించారు. అదే విధంగా పిల్లలకు సరైన విద్యాబోధన అందించాల ని ఉపాధ్యాయులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ వెంట కేంద్రీయ విద్యాలయం ప్రిన్సిపాల్ శేష ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణం

## సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని రూరల్,ప్రభాతవార్త:**



ఉద్యోగ జీవితంలో బదిలీలు సర్వసాధారణమని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు.కరీంనగర్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ మంథని బ్రాంచ్ లో డెవలప్‌మెంట్ ఎగ్జిక్యూటివ్ గా విధులు నిర్వహిస్తున్న దిలీప్ కుమార్ బేగంపేట బ్రాంచ్‌కు బదిలీపై వెళ్తున్న సందర్భంగా బుధవారం సాయంత్రం సింగిల్ విండోచైర్మన్ కొత్త శ్రీనివాస్,మేనేజర్ ఉదయశ్రీ,సంఘ పాలకవర్గ సభ్యులు,బ్యాంకు,సంఘ ఉద్యోగులు శాలువాతో ఘనంగా సత్కరించారు.సింగిల్‌విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్,మేనేజర్ ఉదయశ్రీ మాట్లాడుతూ దిలీప్ గత నాలుగేళ్లలో బ్యాంకు ఖాతాదారులకు,సంఘ సభ్యులకు ఎనలేని సేవలు అందించారని కొనియాడారు.దిలీప్ కుమార్ సంఘ సభ్యులకు,రైతులకు రుణాల బట్వాడాలో తక్షణం స్పందించి త్వరిత గతిన రుణాలు ఇచ్చేవారని అతని సేవలను గుర్తు చేశారు.ఉద్యోగ జీవితంలో ఎక్కడ పనిచేసినా ఆ ప్రాంతానికి మంచి పేరు తీసుకురావాలని అన్నారు.దిలీప్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కొత్త శ్రీనివాస్,బ్యాంక్ డిఈ శ్రీనివాస్,సంఘ కార్యదర్శి మామిడాల అశోక్ కుమార్,బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్లు పోతరాజు సతీష్ కుమార్, వసంత, బ్యాంక్, సహకార సంఘ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సంఘాల పోరాట ఫలితంగానే జిల్లా గ్రంథాలయ చైర్మన్ మంథని గ్రంథాలయ సందర్శన

**మంథని రూరల్,ప్రభాతవార్త:**

మంథనిలో శిథిలవస్థలో ఉన్న గ్రంథాలయాన్ని ప్రజాసంఘాల



నాయకులు ఇటీవల సందర్శించి గ్రంథాలయ సమస్యలను పరిష్కరించాలని పోరాటం చేసిన నేపథ్యంలో ప్రజాసంఘాల పోరాట ఫలితంగా బుధవారం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మంథని గ్రంథాలయాన్ని సందర్శించారని. ప్రజాసంఘాల నాయకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజా సంఘాల నాయకులు గ్రంథాలయ చైర్మన్ కు వినతి పత్రాన్ని అందించారు. అ్ననతరం వారు మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులేని గ్రంథాలయాన్ని మంథని కాలేజ్ గ్రౌండ్ లోకి మార్చాలని గ్రంథాలయాన్ని మోడల్ గ్రంథాలయంగా నిర్మించాలని 500 మంది పాఠకులు చదువుకునే విధంగా నిర్మించాలని వారు కోరారు . అదే విధంగా ఖాళీగా ఉన్న అసిస్టెంట్ లైబ్రేరియన్ పోస్ట్ తోపాటు ఇతర పోస్టులను వెంటనే భర్తీ చేయాలని పోటీ పరీక్షకు సిద్ధమయ్యే విద్యార్థుల కొరకు అన్ని రకాల మెటీరియల్ ను మరియు పాఠ్యపుస్తకాలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. విజ్ఞాన కేంద్రంగా మంథని నియోజకవర్గ మారాలంటే ముందుగా గ్రంథాలయాలను అభివృద్ధి చేయాలని కోరారు. దీనిపై స్పందించిన చైర్మన్ తక్షణ సమస్య పరిష్కరించి ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో మంథని నియోజకవర్గ కేంద్రంలో అతి త్వరలోనే అన్ని హంగులాలతో అందరికీ అందుబాటులో ఉండే విధంగా నూతన భవనం ఏర్పాటుకు కృషి చేస్తానని, ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేస్తామని ప్రజా సంఘాల నాయకులకు హామి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బూడిద గణేష్, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆర్ల సందీప్ , డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గోరెంకల సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బావు రవి , తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను నిలబెట్టుకుంది కాంగ్రెస్ ప్రభుత్వం..మోసం చేసింది గత ప్రభుత్వం..

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభాతవార్త కోనరావుపేట:



ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం అని గత ప్రభుత్వం లాగా ప్రజలను మోసం చేయడం లేదని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు బుధవారంమండల పర్యటనలో భాగంగా మర్తన్నపేట గ్రామంలోనిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లనుపరిశీలించారు. ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇల్లు అందుతుందని ఇల్లు ఉండి ఆస్తిపరులకు ఇందిరమ్మ కమిటీ ఇల్లు మంజూరు చేసిన రద్దు చేస్తామని అన్నారు అనంతరం లబ్ధిదారులతో మాట్లాడారు లబ్ధిదారులు మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇల్లు మంజూరు కావడం పట్ల సంతోషంగా ఉందని ఇల్లుకట్టుకునేఅడుగుజాగా ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో అందజేశారని లబ్ధిదారులు అన్నారుమాజీ ఎమ్మెల్యే గ్రామంలో తారు రోడ్డును పరిశీలించిన విప్. గత ప్రభుత్వంలో మారుపాక నుండి మర్తన్నపేట వరకు తారు రోడ్డు వేశారు కానీ మాజీ ఎమ్మెల్యే స్వగ్రామం నాగారం గ్రామంలో సుమారు కిలోమీటర్ తార్ రోడ్డు వెయ్యలేదు ఆ రోడ్డును వేయమని ఎన్నో మార్లు గ్రామస్తులు మాజీ ఎమ్మెల్యేను వేడుకున్నారు కానీ రోడ్డు వేయలేదు నేడు ఎన్నికల ముందు గ్రామంలో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఇటీవల ఎంఎంఆర్ గ్రాంట్ కింద వేములవాడ నంది కమాన్ నుండి నాగారం వరకు 1 కోటి 50 లక్షలతో ఇటీవల నిర్మించిన రోడ్డును విప్ పరిశీల ఉంచారు.. ఆయన వెంట జిల్లా గ్రామ కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదాల నివారణకు శాశ్వత చర్యలు : సిపి గౌస్ ఆలం

**కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త:**

నగరంలో తరచుగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను నివారించడానికి శాశ్వత పరిష్కార మార్గాలపై పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం, మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్ లు చర్యలు చేపట్టారు.బుధవారం నగరంలోని బ్లాక్ స్పాట్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం మాట్లాడుతూ, మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో ట్రాఫిక్ రద్దీ ఎక్కువగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరిగే బ్లాక్ స్పాట్ ప్రాంతాలను గుర్తించామని తెలిపారు. ఈ ప్రాంతాల్లో ప్రమాదాలకు గల కారణాలను



అధ్యయనం చేస్తున్నామని,వాటి నివారణకు మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పద్మ నగర్ బైపాస్,రాం నగర్, టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధి, మంచిర్యాల చౌరస్తా, గాంధీరోడ్డు, నాఖా చౌరస్తా, కేబుల్ బ్రిడ్జి, బైపాస్ రోడ్డు వద్ద గల మలుపులను పరిశీలించినట్లు వివరించారు. ప్రమాదాల నివారణకు అవసరమైన చోట్ల ఐలాండ్‌ల ఏర్పాటు, యూటర్న్‌ల ఏర్పాటు, యూటర్న్‌ల కుదింపు,సీసీ కెమెరాల ఏర్పాటు, బైపాస్ రోడ్డులో హెచ్‌కేఆర్ సంస్థ చేపట్టవలసిన నిర్మాణాలు వంటి చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖతో పాటు మున్సిపల్, ఆర్అండ్‌బి,హెచ్‌కేఆర్ సంస్థ ,స్మార్ట్ సిటీ డెవలప్‌మెంట్ ప్రతినిధులు పాల్గొన్నారు. నగర ప్రజల భద్రతే లక్ష్యంగా శాశ్వత పరిష్కారాల దిశగాచర్యలుచేపడతామని అధికారులు తెలిపారు.

# కాంగ్రెస్ నేతలకు మతి భ్రమించింది

**మానకొండూరు మాజీ జెడ్పిటిసి శేఖర్‌గౌడ్**

**మానకొండూర్,ప్రభాతవార్త:**



మానకొండూరు నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి కాంగ్రెస్ నాయకులకు, స్థానిక ఎమ్మెల్యేకు మతిభ్రమించి అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని మానకొండూరు బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్ అన్నారు. బుధవారం మానకొండూరు మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్ మాట్లాడుతూ.. జూన్ 26న మానకొండూరు మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్, మానకొండూరు మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఆధ్వర్యంలో ధర్నా చేపట్టి, అర్హులైన పేదలందరికి ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేయాలని, లబ్ధిదారులకు న్యాయం చేయాలని ప్రజల పక్షంగా పోరాటం చేస్తే ప్రజల్లో వచ్చిన ఆదరణను చూసి ఓర్వలేక కాంగ్రెస్ నేతలు అబద్ధపు ప్రచారాలు చేస్తుందని ఆరోపించారు. ప్రభుత్వంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ పాలించే హక్కు ఎంత ఉంటుందో, అదేవిధంగా ప్రతిపక్షంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీకి ప్రశ్నించే హక్కు అంతే ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీ తప్పుడు ఆరోపణలతో ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆరోపించారు. అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. మరోసారి బిఆర్ఎస్ పార్టీపై, మా నేత రసమయిపై తప్పుడు ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ నేతలకు శేఖర్ గౌడ్ హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల నాయకులు పిట్టల మధు, శాతరాజు యాదగిరి, ఎరుకల శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు పాల్గొన్నారు.

# నిరసన తెలిపే హక్కులను సైతం ప్రభుత్వాలు కాల రాయడం సిగ్గుచేటు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ప్రజాస్వామ్యం హితంగా నిరసన తెలిపే హక్కులను సైతం ప్రభుత్వాలు కాల రాయడం సిగ్గుచేటని ఎఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మార్కపురి సూర్య అన్నారు.భారతదేశ ప్రయోజనాలను,ప్రతిష్టను అమెరికాకు తాకట్టు పెడుతున్న నరేంద్రమోదీ విధానాలపై ఉద్యమించాలని, భారతీయులపై అమెరికా దుర్మార్గపు చర్యలను ఆపాలని డిమాండ్ చేస్తూ ఎఐవైఎఫ్ తెలంగాణ సమితి ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా గచ్చిబౌలిలో గల అమెరికా రాయబార కార్యాలయం దగ్గర శాంతియుతంగా ధర్నా చేసే ప్రయత్నం చేస్తున్న నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ట్రంపు,మోడీ విధానాలు ఇలాగే కొనసాగితే ఈ విధానాలకు వ్యతిరేకంగా భవిష్యత్తులో జాతీయస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను హెచ్చరించారు.అరెస్ట్ అయిన వారిలో ఎఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆరేపల్లి మానస కుమార్, కల్లపల్లి నవీన్ ఉన్నారు.

# ముర్మురు నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాలో అంతరాయం

**మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ పూర్ణ చందర్**

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార:**

ముర్మురు నుంచి నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడిరదని ఈఈ మిషన్ భగీరథ గ్రిడ్ పూర్ణ చందర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మూర్మురు హెచ్ఎండబ్ల్యూఎస్ఎస్‌బి పంప్ హౌస్ ప్యానెల్ రూమ్లో గల మిషన్ భగీరథ ప్యానల్ బోర్డులో సాంకేతిక సమస్య తలెత్తడం వలన జూలై 2 ఉదయం 9.45 గంటల నుంచి మిషన్ భగీరథ నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిరదని, మరమ్మత్తు పనులు జరుగుతున్నాయని, మరమ్మత్తు పూర్తి కాగానే నీటి సరఫరా పునరుద్ధరించ బడుతుందని, అందరూ సహకరించాలని మిషన్ భగీరథ గ్రిడ్ ఈఈ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కరీంనగర్ వార్త

# కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయండి

**అల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి**

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జూలై 4వ తేదీన ఎల్,బి స్టేడియంలో నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభను విజయవంతం చేయడానికి కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్‌పార్టీ శ్రేణులతో కాంగ్రెస్ పార్టీ నాయకుడు ఆల్ఫోర్స్ నరేందర్‌రెడ్డి బుధవారం నగరంలోని హోటల్ వి పార్క్ లో సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ ఒక సోదరుడిగా మీతో కలిసి పని చేయడానికి సిద్ధంగా ఉన్నాననీ అన్నారు. రేపటి కాంగ్రెస్‌పార్టీ బహిరంగ సభకు తరలి వెళ్లే వారికి నా వంతు పూర్తి సహకారం అందిస్తాననీ అన్నారు.మనలో విభేదాలు ఉండకూడదు, మనకు ముగ్గురు మంత్రులు ఎంతో అవసరం ఉందన్నారు.మహిళలకు ఏసి బస్సు లేదా వాహనాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు. బహిరంగ సభతో ప్రతిపక్షాలకు కాంగ్రెస్ గొప్పతనం చూపించాలన్నారు.సన్నాహక సమావేశం లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదాంను తనిఖీ చేసిన అదనపు కలెక్టర్

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయం సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను మంగళవారం అదరపు కలెక్టర్ లక్ష్మీకిరణ్, వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లక్ష్మీకిరణ్ మాట్లాడుతూ ఎన్నికలసంఘం మార్గనిర్దేశాల మేరకు ఎప్పటికప్పుడు ఈవిఎం, వివిప్యాట్ గోదాంను తనిఖీచేసి సమగ్ర నివేదికను పంపిస్తున్నట్లు తెలిపారు. ఈవిఎంల రక్షణ భద్రతకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.అనంతరం గోదాం వద్ద సిబ్బంది హాజరు తీరుపై ఆరా తీశారు.ఈవిఎం గోడౌన్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ గార్డులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈవియం గదుల వివి ప్యాట్ గదుల ఏర్పాట్లను పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఆర్డీవో కే.మహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి మడుపు మోహన్,బిఆర్ఎస్ పార్టీ ప్రతినిధి సత్తినేని శ్రీనివాస్,బిజెపి పార్టీ ప్రతినిధి నాంపల్లి శ్రీనివాస్,ఎంఐఎం పార్టీ ప్రతినిది బర్కత్ ఆలీ,టిడిపి పార్టీ ప్రతినిది కళ్యాణపు ఆగయ్య, తదితరులు పాల్గొన్నారు.చీ

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి

**మానకొండూర్, ప్రభాతవార్త:**

మానకొండూర్ గ్రామానికి చెందిన జడల రాజయ్య ఇటీవల మృతి చెందాడు. బుధవారం మానకొండూరు మాజీ ఎమ్మెల్యే ఆరేపల్లి మోహన్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి తాజుద్దీన్, నారాయణ ఉన్నాయి ఉన్నారు.

# జమ్మికుంట మున్సిపాలిటీలో ఆర్‌వోబి బ్రిడ్జి అక్రమణల షాపుల తొలగింపు

## బినామి పేర్ల మీద అడ్డాలు వేసి అద్దెలు వసూలు చేస్తున్న వారిపై ఉక్కుపాదం.. సర్వత్ర హర్షం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కోటి విద్యలు కూటికోసమే అని ఓ మహాకవి ఏనాడు చెప్పాడు. నిరుద్యోగులుగా ఉన్న అనేక మంది ఎదో ఒక చిరువ్యాపారం పెట్టుకుని అంతంత మాత్రంగా సంపాదించుకుని కుటుంబాలను సాదుకుంటూ ఉంటారు. ఇక్కడ



అలాంటిదేమి లేదు. వైట్ కాలర్ ముసుగులో ప్రభుత్వ ఆస్తుల అక్రమణ, అవకాశం ఉంటే అమ్ముకోవడం, లేదంటే కిరాయిలకు ఇచ్చి, ఆ చిరువ్యాపారుల పొట్ట కొట్టి వేలాది రూపాయలు గత 10ఏళ్లుగా వసూలు చేస్తున్నారు. దీనికి మున్సిపాలిటీలోని ఒక ఉద్యోగి అక్రమణదారులకు అండగా ఉండడం, ఆయన అందినంత వసూలు చేసుకోవడంతో వసూళ్ల పర్వం శృతిమించి, రాగాన పడింది. దీంతో కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో ఇంత కాలంగా ఉపాధి ముసుగులో బినామీ పేర్ల మీద అడ్డాలకు అద్దెలు వసూలు చేస్తున్న సంఘటనపై బుధవారం మున్సిపల్ కమీషనర్ మహ్మద్ అయాజ్ జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడి మున్సిపల్ సిబ్బందిని వెంట పెట్టుకుని, అడ్డాల లీస్టు చేతపట్టుకుని, అక్రమించిన అడ్డాలను అక్కడిక్కడే ప్రజల సమక్షంలో నిజానిర్ధారణ చేస్తూ, వెంటవెంటనే కూకటి వేర్లతో షాపులను తొలగించడంతో అక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరుగెత్తాయి. మున్సిపల్ కమీషనర్ చేస్తున్న పనికి పట్టణంలో సర్వత్ర హర్షం వ్యక్తం



అవుతుంది. ఆర్‌వోబి బ్రిడ్జి కింద ఇరువైపుల పాదాచారులు, వాహనాలు నడవడానికి ఇరుకు సందులుగా మారడం వల్ల ఇప్పటికే పందలాది ప్రమాదాలు జరిగాయని పట్టణ ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మున్సిపాలిటీ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలకు విరుద్ధంగా బ్రిడ్జి కింద షాపులు ఏర్పాటు చేయడంతో రాకపోకలకు నిత్యం తీవ్ర అంతరాయం ఏర్పాటుతుంది. పట్టణంలోని కొంత మంది వైట్ కాలర్ పెద్దమనుషులు అడ్డాలను అక్రమించుకుని, చుట్టు నాలుగు రేకులు కొట్టి దానిని ఒక షాపుగా తీర్చిదిద్ది ఇతరులకు నెలవారి కిరాయి వసూలు చేస్తున్న సంఘటనలు ఈ పట్టణంలో కోకొల్లాలు. మరికొందరు స్థలాన్ని అక్రమించుకుని పర్మినెంట్ రేకుల షెడ్లు ఏర్పాటు చేసుకుని, షాపులు తెరవకుండా వృధాగా ఉంచుతున్నారు. మున్సిపాలిటీ అధికారుల నుండి ఎటువంటి అనుమతులు లేకుండా, ఎవరిని అడగకుండా సిమెంట్, కాంక్రీట్‌తో నిర్మించి శాశ్వతంగా ఏర్పాటు చేసుకున్నారు. 42 ఆర్‌ఓబి పిల్లర్లలో ఇరుపక్కల ఎక్కడ గోనసంచి పర్చడానికి స్థలం లేకుండా పోయింది. గడిచిన 10 ఏళ్ల కాలంలో ఎంతోమంది మున్సిపల్ కమీషనర్లు వచ్చిన, పాలకవర్గాలు మారిన ఆ మున్సిపల్‌లో పనిచేస్తున్న ఉద్యోగి మాత్రం తమదైన రాజకీయ ముసుగులో ఆయన ఇంతకాలం వసూలు చేసిన దానిపై షాపులు కోల్పోయిన వారు తిట్టిసాపిస్తున్నారు. ఏదిఏమైనప్పటికి ఆర్‌ఓబి నిబంధనల ప్రకారంగా రాష్ట్ర రోడ్డు రవాణ శాఖ నిబంధనల ప్రకారంగా ఆర్‌ఓబి బ్రిడ్జి కింద ఎక్కడ కూడా ఇరువక్కల ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదు. ఆ మున్సిపాలిటీకి ఆర్థికంగా పరిపుష్టి ఉంటే హైద్రాబాద్ రాజధాని మాదిరిగా పట్టణాన్ని సుందరంగా చూపించేందుకు పూల మొక్కలు, ఆకర్షణీయంగా ఉండే మొక్కలను పెంచి, పట్టణ ప్రజలకు అహ్లాదంగా అందించాలే తప్ప. అక్రమణలు ఎట్టిపరిస్థితులో ప్రోత్సహించవద్దని పట్టణంలోని విద్యావంతులు, నిరుద్యోగులు, ప్రజా సంఘాల నాయకులు మున్సిపల్ కమీషనర్ అయాజ్, మున్సిపల్ సిబ్బందికి అండగా నిలుస్తామంటున్నారు. జమ్మికుంట పట్టణంలోని 30 వార్డులలో ఎక్కడ



అక్రమణలు లేకుండా నెలరోజుల్లోగా క్లీన్ అండ్ గ్రీన్‌గా తీర్చిదిద్దాలని పట్టణ ప్రజలు మున్సిపాలిటీ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ అయాజ్ మాట్లాడుతూ జమ్మికుంట మున్సిపాలిటీని, చుట్టు పరిసరాలను నిబంధనలకు లోబడి కాపాడుకోవల్సిన బాధ్యత మనందరిపై ఉందని, చట్టానికి లోబడి పనిచేస్తున్నానని కమీషనర్ అయాజ్ తెల్పి చెప్పారు. షాపుల తొలగింపులో ఉపాది కోల్పోయిన 60ఏండ్ల మహిళ కన్నీంటి పర్యాంతం కాగా, కమీషనర్ అమెను ఓదార్చి మరోచోట అడ్డా చూపిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి, ఏఈలు నరేష్, వికాస్, టిపివో శ్రీధర్, టిపిబిఓ దీపిక, ఆర్ఐ భాస్కర్, సానిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీకాంత్, టౌన్ ప్లానింగ్ అధికారులు రామరాజు, రాజు, నాగరాజు, మాదవ్‌లతో పాటు మున్సిపల్ జవాన్లు, పారిశుద్య కార్మికులు పలువురు పాల్గొన్నారు.

# అధ్యాత్మిక పూజలతో.. అలరారుతున్న జమ్మికుంట అయ్యప్ప స్వామి ఆలయం..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

ముక్కోటి దేవాలయాలకు పుట్టినిల్లుగా మారిన జమ్మికుంట పట్టణంలో నిత్యం ఎదో ఒక ఆలయంలో ప్రత్యేక పవిత్ర పూజలు జరుగుతూనే ఉంటాయి. అందులో ముఖ్యంగా అవరశబరిమలైగా పేరుగాంచిన శ్రీ అయ్యప్ప స్వామి ఆలయంలో నిత్యం పవిత్ర పూజలు జరుగుతూనే ఉంటాయి. అందులో భాగంగానే ఆషాడమాసం సప్తమి తిథి అయ్యప్ప స్వామి జన్మ నక్షత్రం ఉత్తర నక్షత్రం కావడంతో బుధవారం ఆలయ ప్రధాన అర్చకులు గుడవర్తి శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి ఆలయంలో గణపతిహోమంతో పాటు అయ్యప్ప స్వామికి నవవిధ అబిషేకాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గత వారం రోజుల క్రితం శ్రీ వారాహి అమ్మవారి నవరాత్రులు సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు సిరిమల్లె జయేందర్



గురుస్వామి ఆధ్వర్యంలో తొమ్మిది మంది స్వాములు వారాహి దీక్షలు స్వీకరించగా, ఉత్తర నక్షత్రం పర్వదినం సందర్భంగా ఆలయంలో ఆలయ కమిటీ మాజీ కోశాధికారి గందె గణేష్‌తో పాటు మరో నలుగురు మండల పూజ మహోత్సవాలకు అయ్యప్ప స్వామి ఆలయంలో అయ్యప్ప దీక్షలు స్వీకరించారు. దీనితో ఆలయ ప్రాంగణం అద్యాత్మిక పూజలతో నిత్యం అలరారుతున్నది. ఈ నెల చివరి వారంలో ఓనం పూజ మహోత్సవానికి మాలలు ధరించడానికి అధిక సంఖ్యలో సమాయత్తం అవుతున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సిరిమల్లె జయేందర్



గురుస్వామి తెలిపారు. ఈ కార్యక్రమంలో అయిత శివప్రసాద్ గురుస్వామి, అడువాల శ్రీధర్‌గురుస్వామి, మామిడాల మనోహర్ గురుస్వామి, ప్రతాపరెడ్డి గురుస్వామి, చిన్ని వెంకటరెడ్డి గురుస్వామి, దాసు గురుస్వామిలతో పాటు చంద్రశేఖర్ స్వామి, సదాచారి, మురళి గురుస్వామి, ఎదులాపురం అశోక్, మిల్కూరి తిరుపతిరెడ్డి, బోనగిరి రాజేందర్, తమ్మిశెట్టి శివకుమార్, బొంగోని సదానందం, గోపి, యాద రమేష్, ఇంగిలె ప్రభాకర్‌తో పాటు అధిక సంఖ్యలో అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# తిరుమల కొండపై జమ్మికుంట చిన్నారుల నృత్య ప్రదర్శన

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:

తిరుమల తిరుపతి దేవస్థానం తిరుమల కొండపై శ్రీవారి ఆస్థాన మండపంలో బుధవారం జరిగిన సాంస్కృతి కార్యక్రమంలో జమ్మికుంటకు చెందిన జోష్నిక నాట్య కళాక్షేత్రం తరఫున గురువు బాదెల స్వప్న లత ఆధ్వర్యంలో 26 మంది కూచిపూడి నాట్య కళాకారులు నాట్య ప్రదర్శన చేసి తిరుమల భక్తులను అలరించారు. తిరుమల శ్రీవారి సేవలో ఈ ప్రదర్శన చేసినందుకు గాను చిన్నారులందరు వారి తల్లిదండ్రులు సంతోషం



వ్యక్తం చేశారు. ఈ అవకాశం ఇచ్చిన టిటిడి అధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# హుజూరాబాద్ వార్త

## బస్సును చూసి భయపడకండి.. అధార్‌కార్డు ఇందులో చెల్లుతుంది.. రండి.. కండక్టర్ మొర..




జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినాక ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో హామీలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా మహిళలందరికి అధార్‌కార్డు పల్లెవెలుగు, ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్ బస్సులలో మహిళలు అధార్ కార్డు ఆధారంగానే ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీనితో ప్రయాణికులలో మహిళ ప్రయాణికుల సంఖ్య ఘణనీయంగా పెరగిపోయింది. మహిళ ప్రయాణికుల తాకిడిని తట్టుకోవడానికి అదనపు బస్సులు కావల్సి వచ్చినవి. దీనికి తోడు అధార్‌కార్డుతో మహిళ ప్రయాణికులు బస్సులలో కిక్కిరిసిపోగా, డబ్బులు చెల్లించిన పురుష ప్రయాణికులు బస్సుల్లో నిలబడి దగ్గర, దూరం అనే తేడా లేకుండా చాలా కాలం అష్టకష్టాలు పడ్డారు. దీనితో ఆర్టీసీ అధికార యంత్రాంగం సూపర్ ఎక్స్‌ప్రెస్‌లకు తగ్గించి, అదే బస్సులకు రంగు మార్చి డిలక్స్ బస్సులుగా కొత్త రూపును ఇచ్చిందని పురుష ప్రయాణికులు

వాపోతున్నారు. దీనితో ఆర్డినరీ, ఎక్స్‌ప్రెస్‌ల సంఖ్య గతంలో కంటే కొంత తగ్గిపోయింది. డిలక్స్, సూపర్ లక్సరీ, రాజధాని, గరుడ లాంటి బస్సుల్లో అధార్ కార్డు అనుమతించబడదు. ఇటీవల కరీంనగర్ ఆర్టీసీ రీజియన్‌లోకి అనేక డిపోలకు ఎలక్ట్రిక్ బస్సులు అట్టహాసంతో హర్షాటంగా రోడ్డు మాదికి వచ్చాయి. అయితే ఈ బస్సులను చూసి గ్రామీణ మహిళ ప్రయాణికులు బస్సులు.. జోర్దార్ రంగులతో ఉండడంతో బస్సులో సీట్లు ఖాళీగా ఉన్న అందులో అధార్ కార్డు చెల్లుతుందో.. లేదో నన్న సందేహంతో ఎలక్ట్రిక్ బస్సులు ఎక్కలేకపోతున్నారు. బుధవారం హుజూరాబాద్ ఆర్టీసీ బస్టాండ్‌లోకి వచ్చిన ఎలక్ట్రిక్ బస్సు అందులో సీట్లు ఖాళీగా ఉన్నప్పటికి మహిళ ప్రయాణికులు స్వయంగా ఎలక్ట్రిక్ బస్సు కండక్టర్ అమ్మా బస్సును చూసి భయపడకండి.. ఇది కూడా ఎక్స్‌ప్రెస్ బస్సే.. అధార్ కార్డు ఇందులో అనుమతించడం జరుగుతుంది. రండి బస్సు ఎక్కండి అంటూ మహిళ ప్రయాణికులకు విజ్ఞప్తి చేయడం అక్కడ ఉన్న తోటి ప్రయాణికులను సంబరమశ్చార్యాలకు గురి చేసింది. ఇంకా రానున్న రోజుల్లో ఆర్టీసీ రూపురేఖలు ఇంక ఎలా మారనున్నాయో.. అంటూ మహిళ ప్రయాణికులు వాపోతున్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నేత..

జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని బిజిగిరి షరీఫ్ గ్రామానికి చెందిన రావపల్లి (ఎర్ర) సమ్మయ్య అనారోగ్యంతో నాలుగు రోజుల క్రితం మృతి చెందడంతో బుధ వారం నాడు జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పర్లపల్లి నాగరాజు బిజిగిరిషరీఫ్‌లోని మృతుడి ఇంటికివెళ్లి సమ్మయ్య చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి 50కేజీల బియ్యాన్ని వారి కుటుంబాన్ని అందజేసారు. సమ్మయ్య మృతికి గల కారణాలను ఆయన కుమారుడు అంబేద్కర్, జగ్‌జీవన్‌లను అడిగి తెలుసుకున్నారు. మృతుడు సమ్మయ్య ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతున్ని కోరుకున్నట్లు నాగరాజు తెలిపారు. ఆయన వెంట జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు రావపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సింగిరెడ్డి రంజీత్‌రెడ్డి, రాజులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వర్షాకాలంలో పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**
**పెద్దపల్లి,సుల్తానాబాద్**
**మున్సిపాలిటీ లు పని తీరు పై సమీక్ష**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో,ప్రభాతవార్త:** వర్షాకాలం పారిశుధ్య నిర్వహణ పట్ల పట్టణాలలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం కలెక్టరేట్ లో పెద్దపల్లి,సుల్తానాబాద్ మున్సిపాలిటీ లు పని తీరు పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.పట్టణాలలో చేపట్టిన అభివృద్ధి పనులు, పారిశుధ్య నిర్వహణ,త్రాగు నీటి సరఫరా,టౌన్ ప్లానింగ్,రెవెన్యూ వసూలు, వన్‌మహోత్సవం సంబంధిత అంశాల పై కలెక్టర్ చర్చించి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,పట్టణాలలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి ద్వారా చేపట్టిన అంతర్గత రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులను నిర్ణిత గడువు లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో ప్రతి రోజూ త్రాగు నీటి సరఫరా చేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.పట్టణాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల వివరాలకు ఎప్పటికప్పుడు చెల్లింపులు చేయాలని కలెక్టర్ తెలిపారు.జూలై 15 నాటికి రోడ్డు పై ఎక్కడా చెత్త, ప్లాస్టిక్ ఉండకూడదని అన్నారు.పబ్లిక్ టాయిలెట్స్ శుభ్రంగా మేయింటేన్ చేయాలని అన్నారు.మార్కెట్, పెట్రోల్ బంక్ వద్ద పబ్లిక్ టాయిలెట్స్ ఉండాలని అన్నారు.పబ్లిక్ ప్రదేశాలో చెత్త వేస్తే భారీ జరిమానా విధించాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, గుంతలను పూర్తి స్థాయిలో పూడ్చివేయాలని అన్నారు.ఈ సమావేశంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త



## ఘనంగా జాతీయ వైద్యుల దినోత్సవం

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




జాతీయ వైద్యుల దినోత్సవ వేడుకలను సింగరేణి ఏరియా ఆసుపత్రిలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జీఎండి.లలిత్ కుమార్‌హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బిసి రాయ్ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుకోవటం జరుగుతుందని తెలిపారు.వైద్య వృత్తిలో వారి చేసిన సేవలను గుర్తు చేసుకుని ప్రతి సంవత్సరం వారి జన్మదిన సందర్భంగా ఈవేడుకలు జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. స్థానిక ఏరియా ఆసుపత్రిలో సాయి ప్రియ అనే గర్భిణీ జూన్ 4 న ప్రాణాపాయం నుంచి డాక్టర్ ఇందిరా,డాక్టర్ మద్దిలేటి డాక్టర్ వినోద్ రక్షించగా, డాక్టర్స్‌కి కొత్తగూడెం చీఫ్ మెడికల్ ఆఫీసర్ పంపిన ప్రశంసా పత్రాలను జీఎం అందజేసి,వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు అంబికా, మద్దిలేటి, విక్రమ్,మురళీ, మల్లేష్, సాయిప్రియ, ఇందిరా, వినోద్, సిస్టర్స్ కుసుమ,ఇందిరా పాల్గొన్నారు.

# ఓసిపి 5లో అవగాహన

**గోదావరిఖని,ప్రభాతవార్త:**



వర్షాకాలంలో ఆరోగ్య పరంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఓసిపి 5లో ఉద్యోగులకు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ కె.పద్మ బుధవారం అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు కూడా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు రాకుండా చర్యలు తీసుకోవాలని, కలుషిత ఆహారం, కలుషిత నీటిని తినటం తాగడం చేయవద్దని తెలిపారు. వర్షాకాలంలో అంటూ వ్యాధులు సోకే ప్రమాదం ఉన్నందున తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నీటిని మరిగించి తాగాలని,తద్వారా ఏదైనా బ్యాక్టీరియా లేదా వైరస్ ఉన్నట్లయితే చనిపోతుందని సూచించారు.ఈ కార్యక్రమంలో గని మేనేజర్ అనిల్ గబాలే, ఏఐటియుసి ఫిట్ సెక్రటరీ గుర్రం ప్రభుదాస్, గని రక్షణాధికారి గంధం రాములు, సిఎంఎఐ ఏరియా వైస్ ప్రెసిడెంట్ పెరుమాళ్ళ శ్రీనివాస్, సూపరింటెండెంట్ ఇంజనీర్ వేణుగోపాల్, సీనియర్ సర్వే ఆఫీసర్ దీటి చంద్రమోళి తదితరులున్నారు.

## చనిపోయిన హోంగార్డ్ కుటుంబానికి ఆర్థిక చేయూత

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),ప్రభాతవార్త:**



రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధి రామగుండం సబ్ యూనిట్ పరిధిలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య సమస్యలతో చనిపోయిన హోం గార్డ్ మాతంగి రమేష్ కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమనిధి నుంచి ఆర్థిక చేయూత అందించారు.మృతి చెందిన హోంగార్డు భార్య భార్గవికి రాష్ట్ర హోం గార్డ్స్ సంక్షేమ నిధి నుంచి మంజూరైన 15 వేల రూపాయల చెక్‌ను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ తన ఛాంబర్‌లో బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్స్ ఆర్ఐ వామన మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## హోంగార్డులకు రెయిన్ కోట్ల పంపిణీ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం),ప్రభాతవార్త:**



వర్షాకాలం ప్రారంభం కావడంతో విధి నిర్వహణలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు హోంగార్డులకు రెయిన్ కోట్లను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ పంపిణీ చేశారు.సిపి మాట్లాడుతూ పోలీసు వ్యవస్థలో హోంగార్డు అధికారులు ప్రజల రక్షణ కోసం సమర్థవంతంగా విధులు నిర్వహణకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారన్నారు. వర్షకాలం సమయంలో ట్రాఫిక్ నియంత్రణ, రాత్రిపూట విధుల్లో, బందోబస్తు వంటి విధులను హోంగార్డులు కొనసాగించడానికి రెయిన్ కోట్స్ సహాయపడుతాయని తెలిపారు.రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధి పెద్దపల్లి, మంచిర్యాల జోన్ హోం గార్డ్స్‌కు రెయిన్‌కోట్స్ అందరికి రెండు రోజులలో అందించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి అడ్మిన్‌సి.రాజు,ఎఆర్ఏసిపి ప్రతాప్, ఆర్ఐ హోంగార్డ్స్ వామనమూర్తి, హోంగార్డ్స్ పాల్గొన్నారు.

## దేశ వ్యాప్త సమ్మె కేంద్రానికి గుణపాఠం అవ్వాలి

**ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్**

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



జూలై 9న జరుగనున్న దేశ వ్యాప్త సమ్మె కేంద్రానికి గుణపాఠం అవ్వాలని ఐఎన్‌టియుసి కేంద్ర కార్యదర్శి గడ్డం తిరుపతి యాదవ్ అన్నారు. సింగరేణి ఆర్జీ 3 ఓసిపి 1 ఆపరేషన్స్ సైట్ కార్యాలయం, బేస్ వర్క్ షాప్‌లో బుధవారం ఉదయం షిఫ్ట్‌లో జెఎసి ఆధ్వర్యంలో సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ కార్మిక వ్యతిరేక చట్టాలను, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, సింగరేణిలో కనీస వేతనం అమలు,దిగిపోయిన కార్మికుల కనీస పెన్షన్ పెరుగుదల, తెలంగాణ రాష్ట్రంలోని బొగ్గు గనులను వేలం లేకుండా సింగరేణికే అప్పజెప్పాలని తదితర డిమాండ్లతో దేశవ్యాప్తంగా జరిగే సమ్మెలో కార్మికులందరూ పాల్గొనాలని కోరారు.ఈ సమావేశంలో నాయకులు జి.వెంకటస్వామి, సయ్యద్ సలీం, రామచందర్, రవి కుమార్, చంద్రశేఖర్, వైవి రావు, ఎంఆర్‌సి రెడ్డి, డిటి రావు, శేఖర్, నాగేల్లి సాంబయ్య, పింగిలి సంపత్ రెడ్డి, అల్లం తిరుపతి, శ్రీకాంతా రావు, కొమురయ్య, రాజేష్ తదితరులున్నారు.

## దేశవ్యాప్త సమ్మె బుక్ లెట్ ఆవిష్కరణ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



జూలై 9న దేశవ్యాప్తంగా జరిగే సమ్మె జయప్రదం కోసం నరేంద్ర మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేకమైన లేబర్ కోడ్స్ వల్ల జరిగే నష్టాలను తెలిపే సిఐటియు ముద్రించిన బుక్ లెట్‌ను సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో సింగరేణి ఆర్జీ 1 పరిధి లోని జికెకె 2వ గనిలో బుధవారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ,ప్రభుత్వ రంగ సంస్థలు, సింగరేణి బొగ్గు పరిశ్రమను రక్షించుకోవాలని, కార్మికులకు అనుకూలమైన 29 కార్మిక చట్టాలను కాపాడుకోవాలని, ఐక్యతతో ఏకకంఠంతో ఈ ప్రభుత్వంపై సమ్మెతో తిరగబడాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ1 ఉపాధ్యక్షులు ఆసరి మహేష్, పుప్పాల శ్రీనివాసరావు, వంగల రాములు, అనబోయిన శంకరన్న, పెండ్యం సమ్మయ్య, తిప్పారపు రాజు, కృష్ణ, కుమార్, జనార్దన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, సందీప్, కొమురయ్య, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు కార్మికులు పాల్గొన్నారు.

## యాజమాన్యాలకు సమ్మె నోటీసులు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సిఐటియు రామగుండం ఏరియా కమిటీ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ పరిధిలోని పెట్రోల్ బంకులు, షాపింగ్ మాల్స్ యాజమాన్యాలకు బుధవారం సమ్మె నోటీసులు అందజేశారు. అదేవిధంగా పెట్రోల్ బంకులు, విశాల్ మెగా మార్ట్, మోర్ సూపర్ మార్కెట్‌లో పనిచేస్తున్న కార్మికులకు కరపత్రాలు పంచి జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎన్.బిక్షపతి, జిల్లా కోశాధికారి ఎం.రామాచారి, ఏరియా కన్వీనర్ గీట్ల లక్ష్మారెడ్డి తదితరులున్నారు.

## డాక్టర్ బివి పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల దిగ్భ్రాంతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు, హిప్నాటిస్ట్ డాక్టర్ బివి పట్టాభిరామ్ ఆకస్మిక మృతిపట్ల ఇంద్రజాలికులు, వ్యక్తిత్వ వికాస నిపుణులు మేజిక్ రాజా తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు.ఆయన మృతి ఇంద్రజాల,వ్యక్తిత్వ వికాస రంగాలకు తీరని లోటన్నారు. ఆయన మృతికి తన ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

# ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారు

**-మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన**

చొప్పదండి ప్రభాతవార్త:




విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటేనే అన్ని రంగాలలో రాణిస్తారని మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన అన్నారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగం శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మాట్లాడారు ప్రతి విద్యార్థిని ఆరోగ్యాన్ని నిరక్ష      ్యం చేయవద్దని సూచించారు ఎలాంటి సమస్యలు ఉన్న తొందరగా వైద్యులను సంప్రదించి చికిత్స పొందాలని సూచించారు ఈ సందర్భంగా పాఠశాలలోని విద్యార్థులకు వైద్య పరీక్షలను నిర్వహించి మందులను అందజేశారు ఈ కార్యక్రమంలో డాక్టర్ సురేందర్ సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి ఆశా వర్కర్లు వనజ సుజాత పద్మ స్వరూపపలువురు ఆసుపత్రి సిబ్బంది పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# పాఠశాల నిర్మాణం కోసం భూములు ఇచ్చాం..న్యాయం చేయండి

**-- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిరసన వ్యక్తం చేసిన భూ నిర్వాసితులు**

కమలాపూర్, ప్రభాత వార్త:



పాఠశాల నిర్మాణం కోసం తమ భూములను ఇచ్చామని, కానీ ఇప్పటి వరకు తమకు న్యాయం చేయలేదని కమలాపూర్ మండల కేంద్రానికి చెందిన తోట రజిత – రాజు, మారం రేణుక – రమేష్, కడారి మల్లమ్మలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుధవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2016లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నిర్మాణం జరిగినప్పుడు అప్పటి మంత్రి ఈటల రాజేందర్ తోట రజిత – రాజు కు చెందిన 1.5 గుంట భూమి, మారం రేణుక – రమేష్ మూడు గుంటల భూమి, కడారి మల్లమ్మ కు చెందిన రెండు గంటల భూమి అవసరం ఉన్నందున, ఒక గుంట భూమికి మరియొక గుంట కలిపి రెండు గుంటల భూమి ఇప్పిస్తానన్నారు. ఆ భూమిలో సొంత ఇల్లు కట్టిస్తామన్నారు. మీకు ఎవరికైనా పిల్లలు ఉన్నట్లయితే స్కూల్ లో ఏదైనా ఉద్యోగం కూడా ఇప్పించే బాధ్యత నాదని వారికి హామీ ఇచ్చారని, కానీ ఆ హామీని నెరవేర్చలేదని వివరించారు. వారు అనేకసార్లు అధికారులను, ప్రజా ప్రతినిధులను కలిసినప్పటికి, వారి సమస్య పరిష్కారం కాలేదని తెలిపారు. న్యాయం జరిగే వరకు పాఠశాల నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు. వారు వంట చేసుకొని పాఠశాలలోనే ఉంటామని, వారి డిమాండ్లు పరిష్కారం అయ్యే వరకు పోరాటం కొనసాగిస్తామని తెలియజేశారు. వారు అప్పటి నుండి ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులకు, కలెక్టర్, ఇతర అధికారులను కూడా అనేకసార్లు కలిసినప్పటికి వారి సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూడా ధర్నా చేపట్టామని తెలిపారు. అప్పుడు ఉన్న సిఐ సమస్యను పరిష్కరిస్తానని తెలిపారు. అయినప్పటికి ఎటువంటి న్యాయం జరగలేదని అన్నారు. ఈ నిరసనతో పాఠశాలలో విద్యాభ్యా సం దెబ్బతింటుందని, అధికారులు, ప్రజా ప్రతినిధులు ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. వారు పాఠశాల గేటుకు అడ్డంగా ఉండి నిరసన వ్యక్తం చేశారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన డిసిహెచ్ఎస్ కృష్ణ ప్రసాద్

చొప్పదండి ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కరీంనగర్ డి సి హెచ్ ఎస్ కృష్ణ ప్రసాద్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో రోగులకు అందిస్తున్న వైద్య సేవలను అడిగి తెలుసుకుని సంతృప్తిని వ్యక్తం చేశారు సిబ్బంది అందిస్తున్న సేవలను కొనియాడారు పలు రిజిస్టార్లను తనిఖీ చేశారు ఆరోగ్య మహిళలను విజయవంతం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రీ కీర్తన డాక్టర్ సుధాకర్ సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి సయ్యద్ జాకీర్ హుస్సేన్ హెడ్డినర్స్ మార్త పలువురు స్టాఫ్ నర్సులు ఆశా వర్కర్లు సిబ్బంది పాల్గొన్నారు.

# వర్షాలు కురవాలని గ్రామ దేవతలకు పూజలు

చొప్పదండి ప్రభాతవార్త:



సకాలంలో వర్షాలు కురిసి సమృద్ధిగా పంటలు పండాలని చొప్పదండి పట్టణంలోని శివకేశవ రైతు సంఘం ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు పూజలు చేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం సభ్యులు డప్పు చప్పులతో చొప్పదండి పట్టణంలోని అన్ని దేవస్థానాలలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు చేశారు. సమృద్ధిగా వర్షాలు పడడంతో పాటు పాడిపంటలకు ఎలాంటి ఆటంకం లేకుండా దిగుబడులు వచ్చేలా దేవతలు చల్లగా చూడాలని ప్రతి ఏడాది రైతు సంఘం ఆధ్వర్యంలో పట్టణంలోని గ్రామ, కుల, ఇతర అన్ని ఆలయాలలో పూజలు చేస్తున్నట్లు సంఘం సభ్యులు తెలిపారు. అనంతరం రైతులు ఒకేచోట వన భోజనాలు చేశారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షుడు బొడిగె శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి అమరగొండ భీరయ్య, క్యాషియర్ పిట్టల భూమయ్య, అమరగొండ శ్రీనివాస్, పెద్దమనుషులు పెద్ది రవి ,గనివేని కుమార్, చేపూరి శీను, అమరగొండ సురేష్, పెద్ది ఆశాలు, పిట్టల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన సదస్సు

జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:



ఏఐఆర్ఎఫ్ జమ్మికుంట బ్రాంచ్ చైర్మన్ డి. రాజేశ్వర్ అధ్యక్షతన ఆన్‌లైన్ నేరాలు, సైబర్ నేరాల పై అవగాహన సదస్సు నిర్వహించారు. దీనిలో భాగంగా హెల్ప్ ఇండియా సంస్థ వారి సౌజన్యంతో స్టేట్ ప్రాజెక్టు కో ఆర్డినేటర్ పి. శ్యామ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎండి. మొయినుద్దీన్, విద్యాసాగర్, ట్రెజరీ టి. వెంకటస్వామి, ఖాదర్ ఖాన్, శీలం మల్లేశం, కాజా మైనుద్దీన్, బి. సమ్మయ్య, పరశురాములు, బి. చంద్రయ్య, లక్ష్మి, రాధమ్మ, హుస్సేన్, ఎస్. పోచయ్య, శాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త

## టీబీ ముక్త్ భారత్ అభియాన్ పై విస్తృత ప్రచారం జరపాలి

మల్యాల, ప్రభాతవార్త:



క్షయ వ్యాధి నిర్మూలన లక్ష్యంగా ఏర్పడ్డ టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం మల్యాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జగిత్యాల జిల్లా డిప్యూటీ డి ఎం హెచ్ ఓ ఎన్ ,శ్రీనివాస్ సందర్శించారు, ఈ సందర్భంగా ఆయన మండల వ్యాప్తంగా చేపట్టిన సర్వేలు, వ్యాధి గ్రస్తుల నిర్ధారణ ఆన్లైన్ వివరాల నమోదు పరిశీలించారు, అనంతరం మాట్లాడుతూ, టిబి వ్యాధి లక్షణాలు, నిర్ధారణ, చికిత్స తీసుకోవాల్సి న జాగ్రత్తలు పోషకాహారల పై వివరించారు,60 ఏళ్ల పైబడిన వ్యక్తులకు బిపి, షుగర్ ,క్యాన్సర్, హెచ్ఐవి, పౌష్టికాహార లోపం, మత్తు పదార్థాలు వంటి వాటికి లోనైన వారిని గుర్తించి సరైన చికిత్స అందించేందుకు గాను నిర్ధారణ జరిపి సర్వే రిపోర్ట్‌ను ఆన్లైన్‌లో ఎప్పటికప్పుడు అందించాలని సిబ్బందికి సూచించారు, గ్రామాల వారిగా శిబిరాలను నిర్వహించి వ్యాధి లక్షణాల ఉన్న వారి వివరాలు నమోదు చేపట్టాలన్నారు, జూన్ 1 నుండి సెప్టెంబర్ 15 వరకు 100 రోజులు జరిగే ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో విజయవంతం చేయాలని కోరారు, కార్యక్రమంలో మండల వైద్యాధికారి మోనిక తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**-మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు**

చొప్పదండి ప్రభాతవార్త:

పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని మున్సిపల్ కమిషనర్ కీర్తి నాగరాజు అన్నారు ఈ మేరకు పురపాలక సంఘం వందరోజుల ప్రణాళికలో భాగంగా బుధవారం పట్టణంలోని గుమ్మాపూర్ ఎక్స్ రోడ్డు



సమీపంలో మొక్కలను నాటి మాట్లాడారు మొక్కలు నాటితేనే పర్యావరణాన్ని పరిరక్షించవచ్చుని అన్నారు నాటిన మొక్కలను కూడా సంరక్షి ంచే బాధ్యతను ప్రతి ఒక్కరూ తీసుకోవాలని సూచించారు నేడు నాటిన మొక్కలు భావితరాలకు ప్రకృతిని అందిస్తాయని అన్నారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ప్రశాంత్ కుమార్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ స్వర్గం శివాని శానిటరీ ఇన్స్పెక్టర్ జూనియర్ సహాయకులుఎ న్నం అంజయ్య మెప్మా టౌన్ కోఆర్డినేటర్ ఎం అనిత పలువురు ఆర్పీలు పాల్గొన్నారు.

## రామ్ మోహన్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే దంపతులు...

సత్తుపల్లి జూన్ 30 ప్రభాత వార్త:

సత్తుపల్లి మండలం కొత్తూరు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రామ్మోహన్ రెడ్డి అనారోగ్యంతో ఖమ్మం ప్రైవేటు వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని రాష్ట్ర ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానందు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్లు సోమవారం ఆస్పత్రికి వెళ్లి పరామర్శించారు.

# వర్షాకాల నేపథ్యంలో సిద్ధంగా జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్

**◆ నాంపల్లి చెరువులో ఎన్డిఆర్ఎఫ్ బృంద సభ్యులతో శిక్షణలో పాలోన్న జిల్లా ఎస్పీ**



వేములవాడ రూరల్ ప్రభాతవార్త:

వర్షాకాలం దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలనీ విపత్కర సమయాల్లో సహాయం కోసం పోలీస్ వారికి సమాచారం అంధిస్తే తక్షణ సహాయక చర్యలు చేపడుతమని జిల్లా ఎస్పీ మహేష్ అన్నారు.వర్షాకాలం దృష్ట్యా భారీవర్షాలు , వరదలు,ఇతర ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా 12 మందితో కూడిన జిల్లా డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ బృందం 24 గంటలు అందుబాటులో ఉండి తక్షణ సహాయక చర్యలు చేపడుతుందని అన్నారుబుధవారం వేములవాడ పట్టణ పరిధిలోని నాంపెల్లి గ్రామ చెరువులో భారీ వర్షాలు,వరదలు,ప్రకృతి వైపరీత్యాలు జరిగినప్పుడు తక్షణమే స్పందించి ఎలాంటి చర్యలు చేపట్టాలి అనే అంశాలపై ఇస్తున్న శిక్షణలో పాల్గొని డిఆర్ఎఫ్ బృంద సభ్యులతో కలసి బోటులో ప్రయాణించి డిఆర్ఎఫ్ అధికారులకు,సిబ్బందికి పలు సూచనలు ఇచ్చి అత్యవసర సమయంలో వెంటనే స్పందించేందుకు సంసిద్ధంగా ఉండాలని సూచించారు.ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.... వర్షాకాలం దృష్ట్యా జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండలని, భారీ వర్షాల దృష్ట్యా వరదలు,ప్రకృతి వైపరీత్యాలు,అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు వెంటనే స్పందించేందుకు జిల్లా పోలీస్ తో పాటుగా అందుబాటులో దీళినీబృందం అందుబాటులో ఉంటుందని అన్నారుజిల్లా డిఆర్ఎఫ్ బృందం వద్ద రెస్క్యూ బోటు,మోటార్ మిషన్, మెడికల్ స్ట్రక్చర్, లైఫ్ జాకెట్స్, లైఫ్ బాయ్స్,వుడ్ కట్టర్స్ మిషన్ లాంటి ఆధునిక పరికరాలతో ప్రజలకు ఆపత్కాల సమయంలో ప్రాణ నష్టం ఆస్తి నష్టం సంభవించకుండ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటుందని అన్నారు.ఎవరైనా ఆపదలో ఉంటే వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు, డయల్100కి ఫోన్ చేసి సమాచారం అందిస్తే తక్షణమే సహాయక చర్యలు చేపడుతమని అన్నారు ఈకార్యక్రమంలో వేములవాడ పట్టణ సీఐ వీరప్రసాద్, ఆర్.ఐ లు రమేష్, యాదగిరి, ఆర్.ఎస్.ఐ లు శ్రవణ్ యాదవ్, సాయి కిరణ్, రాజు,ఎస్.ఐ ఎల్లగౌడ్, డిఆర్ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టేయడమే ప్రభుత్వ లక్ష్యం..

**◆ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

ప్రభాతవార్త కొనరావుపేట:



నిరుపేదలకు పక్కా ఇల్లు కట్టేయడమే ప్రభుత్వ లక్ష్యమని నిరుపేదల సంక్షేమమే ధ్యేయమని వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు బుధవారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి, కళ్యాణలక్ష్మి ్మ షాది ముబారక్ చెక్కులను మండల పరిధిలో 64 కళ్యాణ లక్ష్మి ్మ!!షాదీ ముబారక్ ,17 లక్షల 46 వేల విలువ గల 50 ముఖ్యమంత్రి సహాయనిచెక్కులను లబ్ధిదారులకుప్రభుత్వ విప్ పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల క్రితం పేద ప్రజలకు అండగా ఉండే ప్రజా ప్రభుత్వనికిఅవకాశం ఇచ్చారని కేసీఆర్ రాష్ట్రాన్ని ఆర్థికంగా విధ్వంసం చేసి రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చరని గతంలో ఏటా 6 వేల కొట్లు కడితే నేడూ ప్రతీ నెలా 6 వెలు కొట్ల అప్పులకు చెల్లిస్తునట్లు చెప్పారుగత ప్రభుత్వం అమలు చేస్తున్న ఒక్క పథకాన్ని కూడా రద్దు చేయకుండా వాటిని కొనసాగిస్తూ నూతన పథకాలను అమలు చేస్తున్నాంఅన్నారు..ప్రజా ప్రభుత్వం ఏర్పడిన మూడు రోజుల నుండీ మహిళా తల్లులకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం జరిగిందని తద్వారా ఇప్పటి వరకూ సుమారు 1 కోటి 50 లక్షల ప్రయాణాలు చేస్తే సుమారు 6 వేల కొట్లు ఆర్టీసీ కి చెల్లింమని రాష్ట్రంలో 500 రూపాయలకే ఉచిత సిలిండర్,2 లక్షల రుణమాఫీ, రైతూ భరోసా కింద 9 రోజుల్లో 9 వేల కోట్ల చెల్లిన్డ జరిగిందన్నారు.. పది సంవత్సరాలుగా పేద ప్రజలు ఎదురు చూస్తున్నా నూతన రేషన్ కార్డులను మంజూరు చేయడం జరిగిందని మండలలో పరిధిలో సుమారు 3000 వేల వరకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు తెలిపారుఇందిరమ్మ ఇళ్ల మంజూరివిషయంలో జాగ్రత్తగా ఉండాలని ఇప్పటికే సొంత ఇల్లు ఉన్నవారికిఇందిమ్మ ఇల్లుకేటాయించవద్దని ఇందిరమ్మ కమిటీ సభ్యులకుసూచించారుమండలంలోని బ్రిడ్జల నిర్మాణం చేపట్టడంజరుగుతుందన్నారు.. మల్కపేట రిజర్వాయర్ నుండి ఎల్లారెడ్డిపేట మండలం వరకు నీటిని విడుదల చేయడం జరిగిందనీ,త్వరలోనే ఎడమ కాలువ కోసం భూసేకరణ చేపడతామని తెలిపారు.. మాజీ ఎమ్మెల్యేస్వగ్రామానికి నీరు, రోడ్డు వేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ వరలక్ష్మి ్మ ఎంపీడీవో శంకర్ రెడ్డి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఫిరోజ్ పాషా జిల్లా కాంగ్రెస్ నాయకులు జగన్ మోహన్ రెడ్డి చేపూరి గంగాధర్ చందనగిరి గోపాల్ గొట్టె రుక్మిణి సింగల్ విండో డైరెక్టర్లు కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ప్రజలకు మౌళిక వసతుల కల్పనే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**

**- 24, 25, 26, 27 వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

వేములవాడ, ప్రభాతవార్త:



ప్రజలకు మౌళిక వసతుల కల్పనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడలోని 24, 25, 26, 27 వార్డుల్లో సిసి రోడ్లు, సైడ్ డ్రైన్‌లు, పలు అభివృద్ధి పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాటా ్లడుతూ గత పది సంవత్సరాలలో గత ప్రభుత్వ హయాంలో పడవు పడ్డ పనులను పూర్తి చేస్తున్నామని తెలిపారు. వివిధ వార్డుల్లో పేరుకు పోయిన సమస్యలను పరిష్కరించుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు దేశంలో ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించామని తెలిపారు. రైతన్నల, నేతననల అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. రైతులకు రుణ మాఫీ చేసిన విధంగా, నేతన్నలకు రుణ మాఫీ చేయడం జరిగిందని తెలిపారు. వేములవాడ పట్టణంచేనేతకు ఒక క్లస్టర్‌గా ఉందని, నేతన్నలు సుదీర్ఘకాలంగా ఎదురు చూసిన యారన్ డిపో మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమాంతంగా చేస్తుందని తెలిపారు. రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డి సర్కారుకు ప్రజలు మరింత అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, పట్టణ అధ్యక్షుడు సంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ అన్వేష్, మాజీ కౌన్సెలర్లు, కాంగ్రెస్ నాయకులు తదితరులున్నారు.

# వేములవాడ వార్త

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన

చందుర్తి జూన్ 2 ప్రభాతవార్త:



చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో 2 వ అంగన్వాడి కేంద్రంలో బుధవారం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు, అలాగే గర్భవతులకు బాలింతలకు బాలామృతం పంపిణీ చేశారు, సబ్ సెం టర్ పరిధిలో గర్భవతులకు వైద్య పరీక్షలు నిర్వహించారు, ఈ సందర్భంగా అంగన్వాడి యొక్క సేవలు, ప్రాముఖ్యత గురించి గర్భవతులకు, బాలింతలకు వివరించారు,ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యా యురాలు బుర్ర రేణుక, న్యాత పద్మ, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి నవ్య జ్యోతి ఏఎన్ఎం వజ్ర ఆశా కార్యకర్తలు రమణ, వసంత, పిల్లల తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## పలువురిని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండల కేంద్రంలోనీ ఇటీవల మరణించిన బొమ్మన రాంబాయి, బాసని రాజా గంగు కుటుంబ సభ్యులను బుధవారం రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ వెంట ఏఎంసి చైర్మన్ చేలుకల తిరుపతి, మాజీ జడ్పిటిసి మీనయ్య, డిసిసి కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రం గంగ నరసయ్య, తర్రె మనోహర్, మాడిశెట్టి అభిలాష్, తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తికి ఆర్థిక సహాయం

ప్రభాతవార్త కొనరావుపేట:

మండలం లోని నిమ్మ పెల్లి గ్రామంలో అనారోగ్యంతో బాధపడుతున్న గౌడ్ రమేష్‌కు నిమ్మ పెల్లి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్థిక సహాయం అందజేశారు. నిన్న పెల్లి గ్రామానికి చెందిన రమేష్ పక్షవాతంతో బాధపడుతున్నారు పేదరికంలో ఉన్న రమేష్ కు మెరుగైన వైద్యం అందించేందుకు నిమ్మ పెల్లి ఫ్రెండ్స్ యూత్ ఆధ్వర్యంలో 20వేల 500 రూపాయలను ఆర్థిక సహాయాన్ని అందజేశారు ఈ సందర్భంగా ఫ్రెండ్స్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.



# మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో గ్రంథాలయం అభివృద్ధి చేస్తా

### గ్రంథాలయ చైర్మన్ అన్నయ గౌడ్

**మంథని,ప్రభాతవార్త:**

మంథని గ్రంథాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని జిల్లా గ్రంథాలయ చైర్మన్ అన్నయ గౌడ్ అన్నారు. బుధవారం మంథని పట్టణంలోని గ్రంథాలయాన్ని ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ఐటీమంత్రి దుద్దిల్ల శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో వాటర్‌బోర్వెల్, మోటారు, రేకులషెడ్, సుమారు పదిలక్షల నిధులతో మంత్రి శ్రీధర్‌బాబు నిర్వహించబోతున్నారు. త్వరలోనే మంథని గ్రంథాల



య భవనాన్ని జిల్లాలోని అత్యద్భుత భవనాన్ని నిర్మాణంచేస్తానని అంతటి అన్నయ్య గౌడ్ అన్నారు. రాష్ట్ర ఐటీమంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో గ్రంథాలయాన్ని నిరుద్యో గుల ఉద్యోగ నిలయాలుగా మారుస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ నియంత్రణ మండలి మెంబర్ శశిభూషణ్ కాచే, సహకార చైర్మన్ కొత్త శ్రీనివాస్, జిల్లా ఆర్టీఏ మెంబర్ మంథని సురేష్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్ బూడిద శంకర్, సీనియర్ నాయకుడు అజీమ్‌ఖాన్, కుడుదుల వెంకన్న, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, సోషల్‌మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్‌గౌడ్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంథని రాకేష్, ఆరెల్లి వరుణ్‌గౌడ్, బెజ్జంకి డిగంబర్, గడ్డం సత్యనారాయణ, బూడిద రమేష్, చంద్రు విజయ్, ఎరుకల సురేష్, శ్రీనివాసు ఫహీం. శంకర్ లింగం, తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ పార్టీ కి క్రాంతి రాజీనామా

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



మాజీమంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ కు రాష్ట్ర బిజెపి అధ్యక్షపదవి రాకపోవటం పట్ల నిరాశతో బుధవారం బీజేపీ పార్టీ కి పెద్దపల్లి జిల్లా అధికార ప్రతినిధి పదవికి రాజీనామా చేస్తున్నట్లు పోతారవేణి క్రాంతికుమార్ తెలిపారు. బిజెపిలో పదవులు లాబింగ్ ఉన్న వారికే దక్కుతున్నాయని ప్రజాబలం కార్యకర్తల బలం ఉన్న వారికి రావటం లేదన్నారు. ఇంత కాలం తనకు సహకారం అందించిన జిల్లా మాజీ అధ్యక్షుడు చందుపట్ల సునీల్‌రెడ్డి, మాజీ ఏంఎల్ఏ రామిరెడ్డికి, పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు.

## దేశ వ్యాప్త సమ్మె వాల్ పోస్టర్స్‌ను విడుదల

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను సింగరేణిలో జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం గోదావరిఖని భాస్కర్‌రావు భవన్‌లో సమ్మె వాల్ పోస్టర్స్‌ను జేఏసీ సంఘాల నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ 44 కార్మిక చట్టాలను కొనసాగించాలని, సింగరేణిలో కొత్త గనులు ఏర్పాటు చేయాలని, మారుపేర్ల సమస్యను పరిష్కరించాలని, కార్మికులకు స్వంత ఇంటి పథకం అమలు చేయాలని, కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలను అమలు చేయాలని, ప్రతి కార్మికుడికి రిటైర్డ్ అయిన తర్వాత కనీస పెన్షన్ 9వేలు చెల్లించాలని తదితర డిమాండ్‌లను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి యాజమాన్యంకు సమ్మె నోటీసును అందజేయడం జరిగిందని తెలిపారు. సింగరేణిలో జూలై 9న జరిగే దేశ వ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ సంఘాలు నాయకులు మడ్డి ఎల్లా గౌడ్, మిర్యాల రాజిరెడ్డి, మెండె శ్రీనివాస్, కే. విశ్వనాథ్, సిపిఐ నగర కార్యదర్శి కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి అసెంబ్లీ పరిధిలో బిజెపి ప్రభారీల నియామకం

### బిజెపి పెద్దపల్లి మండల ప్రభారీగా జంగా చక్రధర్ రెడ్డి

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

పెద్దపల్లి అసెంబ్లీ నియోజక వర్గ పరిధిలోని రెండు మున్సిపాలిటీలు, 6 మండలాలకు బిజెపి కార్యక్రమాల నిర్వహణకై ప్రభారీలను జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి నియామాకం చేశారు. పెద్దపల్లి మండల ప్రభారీగా జంగా చక్రధర్‌రెడ్డి, సహ ప్రభారీగా పర్స సమ్మయ్య యాదవ్, సుల్తానాబాద్ మండల ప్రభారీగా కామినేని రాజేందర్, ఓదెల మండల ప్రభారీగా కొమ్ము తిరుపతి యాదవ్, జూలపల్లి మండల ప్రభారీగా ఠాకూర్ రాంసింగ్, కాల్వ శ్రీరాంపూర్ మండల ప్రభారీగా గర్రెపల్లి



నారాయణ స్వామి, ఎలిగేడు మండల ప్రభారీగా కంకణాల జ్యోతి బసు, పెద్దపల్లి మున్సిపాలిటీ ప్రభారీగా పల్లె సదానందం, సహ ప్రభారీగా మోటం నర్సింగం, సుల్తానాబాద్ మున్సిపల్ ప్రభారీగా కడారి అశోక్ రావులను నియమించారు. బిజెపి మండల పర్యావరణ పరిరక్షణ పెద్దపల్లి కన్వీనర్‌గా భూషణవేన శ్రీనివాస్ గౌడ్, బిజెపి మండల పర్యావరణ పరిరక్షణ కమిటీ పెద్దపల్లి మండల కన్వీనర్‌గా భూషణవేణి శ్రీనివాస్ గౌడ్‌ను నియమితులయ్యారు. ఈ మేరకు బిజెపి జిల్లా పర్యావరణ పరిరక్షణ కన్వీనర్ జంగా చక్రధర్ రెడ్డి నియామకపు ఉత్తర్వులు జారీ చేశారు. తన నియామకానికి సహకరించిన మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణా రెడ్డి, బిజెపి జిల్లా అధ్యక్షుడు కర్రె సంజీవ రెడ్డి, బిజెపి జిల్లా పర్యావరణ పరిరక్షణ కన్వీనర్ జంగా చక్రధర్ రెడ్డికి ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## డివైఎఫ్ఐ సంపూర్ణ మద్దతు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**




నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో జూలై 4న జరిగే సెక్రటేరియట్ ముట్టడికి డివైఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్దతును ప్రకటించింది. బుధవారం గోదావరిఖనిలోని ప్రధాన చౌరస్తా కార్యాలయంలో నిర్వహించిన డివైఎఫ్ఐ ముఖ్య కార్యకర్తల సమావేశంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొర్రెంకల సురేష్, కొంటు సాగర్‌లు మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్‌ను అమలు చేసి ఉద్యోగాలకై నోటిఫికేషన్స్ వేయాలని, అన్ని ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగుల జెఏసి చేపట్టిన సెక్రటేరియట్ ముట్టడికి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న నిరుద్యోగులు హాజరై జయప్రదం చేయాలని డివైఎఫ్ఐ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి అట్ల శివకుమార్ నాయకులు నేతాజీ, సూర్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## వైద్యుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహణ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:**

జ్యూలై 8న ఉదయం 11 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్య పోస్టుల భర్తీకి వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని, ఆసక్తి అర్హత గల అభ్యర్థులు హాజరుకావాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో గల తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న 3 సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ , 1 సివిల్ అసిస్టెంట్ సర్జన్ (ఎంబిబిఎస్) పోస్టులను కాంట్రాక్ట్ ప్రాతిపదికన భర్తీ చేసేందుకు జ్యూలై 8న జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వాక్ ఇన్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నామని అన్నారు. ఆసక్తి గల వైద్యులు తమ యొక్క దరఖాస్తు బయోడేటా తో పాటు అన్ని విద్యార్హతల ఒరిజినల్ సర్టిఫికెట్ల తో పాటు జిరాక్స్ ప్రతులు ఒక సెట్ తో హాజరు కావాలని, జనరల్ సర్జరీ గైనకాలజిస్ట్ , ఆర్థోపెడిక్స్ నిపుణులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వ బడుతుందని, సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులకు నెలకు లక్ష రూపాయలు, సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు నెలకు 52,351 రూపాయల వేతనం ఉంటుందని, ఇతర వివరాలకు 949485396 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు .

## గ్రంథాలయ సంస్థ చైర్మన్ ను సత్కరించిన సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్

**మంథని రూరల్, ప్రభాతవార్త:**



మంథనిలో మోడల్ గ్రంథాలయ భవన నిర్మాణం జరిగే వరకు గ్రంథాలయంలో తాత్కాలిక వసతులు కల్పించేందుకు ఐటి, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు పరిశీలనకు వచ్చిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ను సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ బుధవారం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అంతటి అన్నయ్య గౌడ్ గ్రంథాలయంలో షెడ్ నిర్మాణం, బోర్వెల్ ఏర్పాటు, టాయిలెట్లు నిర్మించేందుకు పరిశీలన జరిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్, టీజీఈఆర్సీ మెంబర్ శశిభూషన్ కాచే, ఆర్టీఐ మెంబర్ మంథని సురేష్, ఏఎంసి మాజీ చైర్మన్ అజీమ్ ఖాన్, మండల కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ బూడిద శంకర్, యూత్ మండల అధ్యక్షుడు సాధుల శ్రీకాంత్, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జ్ ఆరెల్లి కిరణ్ గౌడ్, నాయకులు కుడుదుల వెంకన్న, డిగంబర్, మారుతి, తాటి బుచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## లక్కేపూర్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

**మంథని రూరల్ ప్రభాతవార్త :**



మంథని మండలం లక్కేపూర్ గ్రామంలో గ్రంథాలయం ఏర్పాటు చేయాలని మంథనికి వచ్చిన గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ కు ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంథని రాకేష్ వినతిపత్రం అందజేశారు లక్కేపూర్ గ్రామంలో నిరుద్యోగులు విద్యార్థులు ప్రజల సౌకర్యార్థం గ్రామంలో ఒక లైబ్రరీని ఏర్పాటు చేయాలి అని చదువుకున్న మేధావులు విద్యార్థులకు, రాబోయే తరానికి పిల్లలకు జ్ఞానం పెంచుకోవడానికి లైబ్రరీ అవసరమని తెలిపారు.

## సంగీత నృత్య పాఠశాల ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**మంథని,ప్రభాతవార్త:**

స్థానిక ప్రభుత్వ సంగీత నృత్య పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ శారద బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో కర్ణాటక గాత్రం, కూచిపూడి నృత్యం, పేరణి నృత్యం, మృదంగం, వీణ, వయోలిన్ కోర్సులలో ప్రవేశం కొరకు ఆసక్తి గలవారు దరఖాస్తు చేసుకోగలరని ఆమె తెలిపారు. దరఖాస్తు చేసుకోవడానికి 10 సంవత్సరాలు లేనివారు అర్హులని ఆమె వివరించారు. ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈనెల 31 లోపు దరఖాస్తు చేసుకోగలరని ఆమె సూచించారు.

## గూడెంలో బీరన్న బోనాలు

**ఓదెల, ప్రభాతవార్త:**

ఓదెల మండలం గూడెం గ్రామంలో కురుమ కులస్తుల ఆరాధ్య దైవం బీరన్న బోనాల పండుగ బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటికో బోనంతో వెళ్ళి బీరన్న స్వామికి నైవేద్యం సమర్పించారు డిల్లెంబల్లెం సప్పుల్లతో, ఒగ్గుడోలు విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి మొక్కులు చెల్లించుకున్నారు అనంతరం వారు మాట్లాడుతూ ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఏటా రెండు సార్లు తొలకరి మొదలు తొలిఏకాదశికి, అలాగే సంక్రాంతికి దర్శించుకుంటామని బీరన్న స్వామి అండదండలు అందరిపై ఉండాలని స్వామివారిని కోరారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోవిందుల ఎల్లస్వామి, కురుమ కుల పెద్దలు రాజకొమురయ్య, బీరయ్య, ఓదెలు, కుమారస్వామి, సదయ్య తదితరులు ఉన్నారు.

## పెద్దయ్య దేవునికి ఇల్లారి నిర్మాణం

గొల్లపల్లి ప్రభాతవార్త :



మండలంలోని చందోలి గ్రామంలో వెలసిన పెద్దయ్య దేవునికి పెరిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఇల్లారి (గుడిసె) కప్పారు. వర్షాకాలం ప్రారంభంలో రైతులు పెద్దయ్య దేవుని కి మొక్కులు చెల్లించడానికి ఎక్కువ శాతంలో వస్తుం టా రు. పెద్దయ్య దేవుని గుట్టకు వెళ్లే మార్గం సరిగా లేకపోవడం దేవుని గుడిసె శిథిలావస్థకు చేరడంతో చందోలి పెరిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు ,యువకులు బుధవారం రోజున పెద్దయ్య దేవునికి కర్రలతో గుడిసె వేసి ఇల్లారి కప్పారు. దేవుని వద్దకు వెళ్లే మార్గంతోపాటు ఆలయ ప్రాంగణం అంతా శుభ్రం చేశారు.ఈ కార్యక్రమంలో పెరుక సంగం అధ్యక్షుడు అంకతి తిరుపతి,సభ్యులు శ్రవణ్, రవి, తిరుపతి,సంతోష్,గంగారెడ్డి సత్తయ్య,మధు,సాయి, సుమన్, ప్రణయ్,నవీన్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలి

గొల్లపల్లి , ప్రభాతవార్త :



జులై ఏడవ తేదీన మండల వ్యాప్తంగా గ్రామ గ్రామాన ఎమ్మార్పీఎస్ జెండా ఎగరవేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు చెవులమద్ది రమేష్ పిలుపునిచ్చారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండలంలోని శ్రీరాములపల్లిలో ఎమ్మార్పీఎస్ కమిటి ఏర్పాటు చేశారు.అధ్యక్షులుగా బాలే రవీందర్, ఉపాధ్యక్షులు బాలే తిరు పతి, ప్రధాన కార్యదర్శి, బాలే మనోజ్, కార్యదర్శి గజ్జల సాయి, సంయుక్త కార్యదర్శి, మకిలి లింగయ్య,ప్రచార కార్యదర్శి బాలే చందు లను ఏకగ్రీవంగా నియమించారు.గ్రామం లో జెండా గద్దె నిర్మించాలని నాయకుపు సూచించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## నేటి నుంచి చతుర్వేద స్మార్త పరీక్షలు

వేములవాడ, ప్రభాతవార్త.

నేటి నుంచి 6 వరకు చతుర్వేద స్మార్త పరీక్షలు జరుగనున్నాయి. శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన శ్రీ రాజరాజేశ్వర వేద ఆగమ సంస్కృత విద్యాలయ ట్రస్ట్-వేద పాఠశాల ద్వారా శ్రీ పార్వతీ రాజరాజేశ్వర అఖిల భారత వేద శాస్త్ర స్మార్త ఆగమ విద్వత్ సదస్సు-చతుర్వేద స్మార్త పరీక్షలు నిర్వహించనున్నాం.

## బదిలీపై వెళ్లిన జిల్లా (జీ ఇ సి ఓ) కో ఆర్డినేటర్ అనుపమకు సన్మానం

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జగిత్యాల జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో పనిచేస్తూ పెద్దపల్లి జిల్లా బదిలీపై వెళ్లిన జిల్లా జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ నమిలకొండ అనుపమ ను బుధవారం సన్మానించిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి ఘనంగా సన్మానం చేశారు

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురికి చెందిన లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని దుబ్బల గూడెంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు బుధవారం నోటు పుస్తకాలు, పెన్నులు ఇతర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంఈఓ సీతాలక్ష్మి మాట్లాడుతూ దుబ్బల గూడెం లో విద్యార్థులు చాలా మంది నిరుపేదలని, వారికి నోటి పుస్తకాలు పంపిణీ చేయడం అభినందనీయమని లయన్స్ క్లబ్ నిర్వాహకుల సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యా యుడు శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, లయన్స్ క్లబ్ బాధ్యులు మామిడాల రవీందర్, సర్జారావు, పప్పుల శ్రీనివాస్, పిన్న శ్రీనివాస్, జక్కు రవీందర్, భీమనాతి అశోక్ ,రావర్తి నరసయ్య, గట్ల శ్రీనివాస్, కట్ల శ్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

## మండలానికో బిసి గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలి

### - జాతీయ బీసీ సంక్షేమ సంఘం నాయకులు ఓరగంటి భార్గవరామ్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

బీసీ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మండలానికి ఒక బీసీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రచార కార్యదర్శి ఓరగంటి భార్గవరామ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గొల్లపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భార్గవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా ఉన్న బీసీలకు ప్రైవేట్ పాఠశాలలో చదివించే స్తోమత లేక విద్యను మధ్యలోనే వదిలేస్తున్నారని బీసీలకు ఉన్నత చదువులు అందించడానికి మండలానికి ఒక గురుకుల పాఠశాల, రాష్ట్రంలో 119 నియోజకవర్గాలలో నియోజకవర్గానికి ఒక కేజీ టు పీజీ పాఠశాల చేయాలన్నారు. మెజార్టీ ప్రజలైన బీసీలకు పాఠశాలలు, కళాశాలలు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయి అని స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్న వెనుకబడిన వర్గాలు నేటికీ నాణ్యమైన విద్యను అందుకోలేకపోతున్నారని అన్నారు.ప్రస్తుత విద్యా సంవత్సరంలో బీసీ గురుకుల ప్రవేశాలకు లక్షలలో దరఖాస్తు రాగా కేవలం వేలల్లో మాత్రమే సీట్లను భర్తీ చేశారని దీనివల్ల బీసీ విద్యార్థులు చదువుకు దూరం అవుతున్నారని దరఖాస్తు చేసిన ప్రతి విద్యార్థికి సీట్లు కేటాయించాలని కోరారు.గురుకుల పాఠశాలలకు పెండింగ్లో ఉన్న 450 కోట్ల బిల్లులేని వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## ఉగ్రమాతగా భద్రకాళి అమ్మవారు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

కాకతీయుల రాజధాని ఏకశిలానగరంగా చరిత్ర ప్రసిద్దిగాంచిన వరంగల్ మహానగరంలో పరమపావనమైన పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న శ్రీ భద్రకాళి దేవస్థానంలో శాకంభరీ నవరాత్ర మహోత్సవములు ఏడవ రోజుకు చేరుకున్నాయి. ఉదయం 4 గంటలకు నిత్యాహ్నికం పూర్తిచేసిన పిమ్మట అమ్మవారి ఉత్సవ మూర్తులలో ఇచ్ఛాశక్తిని కాళీ క్రమాన్ని అనుసరించి "ఉగ్ర మాత" నిత్యా గాను షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తిని "శివదూతీమాత" గాను అలంకరించి పూజారాధనలు నిర్వహించారు. ఏ తిథికి ఏ దేవత అధిదేవతో ఆ దేవతను ఆరాధించడం వల్ల ఆ రోజంతా శుభప్రదమౌతుందని జ్యోతిశ్శాస్త్రం చెప్పడం వల్ల భక్తులందరికీ ఈ రోజు శుభప్రదం కావాలని ఆలయంలో అర్చకులు ముందుగా సూర్యోపాసన చేశారు. దశమహావిద్యలలోని కాళీ క్రమాన్ని అనుసరించి సప్తమి తిథికి అధిదేవత ఉగ్రమాత, ఈమెను ఉగ్రతారా అని కూడా అంటారు. ఈమెయే శ్రీరాముని చైతన్య శక్తిగా తంత్రాలు చెబుతున్నాయి. ఈమెను ఉపాసించిన వారికి సామ్రాజ్యైశ్వర్యము, శత్రువిజయము, కలుగుతాయి. అట్లాగే షోడశీ క్రమాన్ని అనుసరించి సప్తమికి అధిదేవత శివదూతి అమ్మవారు. అమ్మవారి జ్ఞానశక్తిని శివదూతిమాతగా అలంకరించి ఆరాధించారు. అమ్మవారు రాక్షసులను పాతాళానికి వెళ్ళిపోయి జీవించమని తనమాటగా చెప్పమని శంకరుని శుంభాసురుని దగ్గరికి దూతగా పంపుతుంది. అప్పటి నుండి అమ్మవారిని శివదూతిగా శాస్త్రాలు కీర్తించాయి. శివదూతి అమ్మవారిని సేవించడం వల్ల అపరిష్కృతంగా ఉన్న వ్యవహారాలన్నీ చక్కబడతాయని ఆలయ ప్రధానార్చకులు శ్రీ భద్రకాళి శేషు తెలిపారు. ఈ రోజు వర్షం కురుస్తున్నాకూడా భక్తులు దేవాలయమునకు అధిక సంఖ్యలో వచ్చారు.

# ధర్మపురి వార్త

## మండల ఇంచార్జ్ విద్యాధికారిగా చెరుకు రాజన్న

గొల్లపల్లి, ప్రభాతవార్త:



శ్రీరాముల పల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపా ధ్యాయులుగా విధులు నిర్వహిస్తున్న చెరుకు రాజన్న బుధవారం గొల్లపల్లి మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. ఇంతకుముందు మండల విద్యాధికారిగా విధులు నిర్వహించిన జమునా దేవి పదవి విరమణ పొందడంతో రాజన్నకు మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించారు .ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, మండలంలోని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సిఆర్పిలు, పలు ఉపాధ్యాయ సంఘాల బాధ్యులు,పుష్పగుచ్చం అందించి స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నూతన బాధ్యతలు స్వీకరించిన మండల విద్యాధికారి రాజన్న మాట్లాడుతూ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు.

## ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎన్నారై ప్రోత్సాహకం

### ◆ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం ప్రోత్సాహక బహుమతులు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త :




పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసిన ఎన్నారై ఎడమల భోజేందర్ రెడ్డి. శంకర్రావుపేట గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఎడమల ఎల్లారెడ్డి జ్ఞాపకార్థం వారి మనుమడు ఎడమల భోజేందర్ రెడ్డి ఇటీవల వెలువడిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని మల్లన్న పేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 544 మార్కులు సాధించి పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన లక్కాకుల వైష్ణవి కి పదివేల రూపాయలు,542 మార్కులతో రెండవ స్థానం నిలిచిన చందనకు ఐదు వేల రూపాయల ప్రోత్సాహక బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానో పాధ్యాయులు యాళ్ల అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ మల్లన్న పేట పాఠశాలలో విద్యాభ్యాసం చేసిన భోజేందర్ రెడ్డి గత మూడు సంవత్సరాల నుండి పదవ తరగతిలో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థిని ,విద్యార్థులకు బహుమతులు అందిస్తున్నారని తాను చదువుకున్న పాఠశాలపై మమకారంతో విద్యార్థులు ఉన్నత చదువులు చదవాలన్న సంకల్పంతో బహుమతులు అందజేసారని తెలిపారు. వారు అందించిన నగదు ప్రోత్సాహంతో విద్యార్థులలో ఆత్మవిశ్వాసం నింపుతూ భవిష్యత్తులో ఇంకా బాగా చదువుకోవాలని తపన పెరుగుతుందన్నారు. పాఠశాల తరపున భోజేందర్ రెడ్డి, వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో శంకర్రావుపేట తాజా మాజీ సర్పంచ్ సరసాని రాజ్యలక్ష్మి తిరుపతిరెడ్డి, మల్లారెడ్డి, కిషోర్, ఉపాధ్యాయులు కర్ణాకర్, రాజేశం, హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత అవసరం

**-రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్**

**-రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో**

**తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ మీట్**

పెద్దపల్లి జిల్లా బ్యూరో (గోదావరిఖని క్రైం), ప్రభాతవార్త:



నేర దర్యాప్తులో మరింత శాస్త్రీయత అవసరమని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ పోలీస్ డ్యూటీ మీట్ జ్యూలై నెలలో వరంగల్‌లో నిర్వహించడం జరుగుతుంది. ఇందులో భాగంగా కాళేశ్వరం జోన్ పరిధిలోని రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల్ జోన్, కొమురంభీమ్ ఆసిఫాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు జిల్లా పరిధిలో ఉన్న పోలీస్ అధికారులకు, సిబ్బందికి రామగుండం పోలీస్ కమిషనరేట్‌లో కాళేశ్వరం జోన్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ పోలీసు వృత్తిలో మరింత నైపుణ్యం, సామర్థం, ప్రతిభ పెంపొందించుకునేందుకు పోలీసు డ్యూటీ మీట్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్షేత్రస్థాయిలో నేర విచారణకు ఎదురయ్యే అంశాలకు సంబంధించి విధులపై ప్రదర్శన చేయడం ద్వారా మెలకువలు నేర్చుకునే అవకాశం ఉంటుందన్నారు. తెలంగాణ రాష్ట్ర రెండవ తెలంగాణ స్టేట్ పోలీస్ డ్యూటీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.




కాళేశ్వరం జోన్ పరిధిలోని అధికారులకు, సిబ్బందికి సైంటిఫిక్ అయిడ్స్ టూ ఇన్వెస్టిగేషన్ ఈవెంట్‌లి లో ఫారెన్సిక్ సైన్స్, క్రైమ్ ఇన్వెస్టిగేషన్, క్రిమినల్‌లా, వ్రాత పరీక్ష, మెడికో లీగల్ టెస్ట్ ఓరల్ టెస్ట్ లిఫ్టింగ్ అండ్ ప్యాకింగ్ ఆఫ్ ఎక్స్ బిట్స్ ప్రాక్టికల్ టెస్ట్, ఫింగర్ ప్రింట్ సైన్స్ ప్రాక్టికల్ అండ్ ఓరల్ టెస్ట్, క్రైమ్ సీన్ ఫోటోగ్రఫీ ప్రాక్టికల్, పోలీస్ పోర్ట్రైట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్, అబ్జర్వేషన్ టెస్ట్ ప్రాక్టికల్ అండ్ రిటన్ టెస్ట్ యాంటి సబాటేజ్ చెక్‌లి ఈవెంట్ లో వెహికల్ సెర్చ్, గ్రౌండ్ సర్చ్, రూమ్ సెర్చ్, యాక్సిస్ కంట్రోల్, కంప్యూటర్ అవేర్నెస్ కాంపిటీషన్ ఈవెంట్‌లో కంప్యూటర్ అవేర్నెస్ ఆఫీస్ ఆటోమేషన్, ప్రోగ్రామింగ్ ఎబిలిటీ, డాగ్ స్క్వాడ్ కాంపిటీషన్‌లి ఈవెంట్‌లో ట్రాకింగ్, ఎక్స్‌ప్లోజివ్ , నార్కోటిక్స్, సెర్చ్, పోలీస్ ఫోటోగ్రఫీ కాంపిటీషన్, పోలీస్ వీడియోగ్రఫీ కాంపిటీషన్ ఈవెంట్స్ నిర్వహించడం జరుగుతుందని, ఇందులో ప్రతిభ కనబరిచిన వారు ఈ నెలలో వరంగల్‌లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ డ్యూటీ మీట్‌కి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిష నల్ డిసిపి అడ్మిన్ సి.రాజు, స్పెషల్ బ్రాంచ్ ఎసిపి మల్లారెడ్డి, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, ట్రాఫిక్ ఎసిపి శ్రీనివాస్ ఎఆర్ ఎసిపిలు ప్రతాప్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ బాబురావు, సిసిఆర్‌బి ఇన్స్పెక్టర్ సతీష్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్ గౌడ్, ఆర్‌ఐలు దామోదర్, వామనమూర్తి, మల్లేశం, శ్రీనివాస్‌లు, కమీషనరేట్ పరిధి, కొమురంభీమ్ ఆసిఫాబాద్, భూపాలపల్లి, ములుగు జిల్లాల పోలీసు అధికారులు, సిబ్బంది, బీడి టీం, డాగ్స్ స్క్వాడ్ సిబ్బంది పాల్గొన్నారు.

# కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి చేయూత

**కలెక్టర్ పమేలా సత్పతి**

**బాలబాలికలతో ఆత్మీయ సమ్మేళనం**

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:

కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన వారికి ఆర్థిక ప్రయోజనాలు అందిస్తున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.కోవిడ్ సమయంలో తల్లిదండ్రులను కోల్పోయి అనాథలుగా మిగిలిన ఏడుగురు బాల బాలికలకు పిఎం కేర్ ద్వారా మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆర్థిక సాయం అందజేస్తోంది. 18 సంవత్సరాల వయసు నిండేసరికి 10 లక్షల రూపాయలు వారి ఖాతాలో జమవుతాయి. జిల్లాలో కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన ఏడుగురు పిల్లలలో నలుగురికి 18 సంవత్సరాల నిండినందున వారితో కలెక్టర్ పమేలా సత్పతి బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అనాథ బాలబాలికతో మాట్లాడి వారి విద్య, జీవన విధానం తదితర విషయాల గురించి అడిగి తెలుసుకున్నారు. కోవిడ్ కారణంగా తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లలకు ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా సహకరిస్తున్నామన్నారు. కష్టపడి చదివి జీవితంలో నిలదొక్కుకోవాలని, పలువురికి ఆదర్శంగా నిలవాలన్నారు. చెడు ఆలోచనలు చేయవద్దని, మంచి మార్గాల్లో పయనించాలని సూచించారు. ఈ సందర్భంగా పిల్లల



సమస్యలను అడిగి తెలుసుకొని ఏం చదువుకోవాలన్నా ప్రభుత్వ సంస్థల్లో అడ్మిషన్లు ఇప్పిస్తామని సూచించారు. పిల్లలకు వారసత్వంగా వచ్చే ఆస్తులను వారికి సంక్రమించేలా చర్యలు తీసుకోవాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. పీఎం కేర్ ద్వారా జమ చేసిన సొమ్మును విద్యా అవసరాలకు ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాంకు పాస్ బుక్, ఆరోగ్య కార్డులు అందజేశారు. ఈ పిల్లల్లో ఒకరు మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాలలో చదువుతుండగా మరో విద్యార్థినికి ప్రభుత్వ నర్సింగ్ కళాశాలలో అడ్మిషన్ ఇప్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంచార్జ్ డిడబ్ల్యూఓ సబిత, సిడబ్ల్యూసి చైర్ పర్సన్ ధనలక్ష్మి ్మ, డిసిపిఓ పర్వీన్, పిఓలు తిరుపతి, శాంత, ఎల్సిపిఓ రాజు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్లలో అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలి

- ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గ్రామపంచాయతీ ఆకస్మిక తనిఖీ
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి ప్రభాతవార్త,

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో ఎలాంటి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులకు సూచించారు ఈ మేరకు మండల పరిధిలోని గుమ్మలాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆకస్మిక పర్యటన చేపట్టి గుమ్లాపూర్ లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గ్రామపంచాయతీ తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఉన్న వసతులను క్షుణ్ణంగా పరిశీలించి ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు గ్రామపంచాయతీ ని సందర్శించి గ్రామ విషయాలను తెలుసుకున్నారు అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని సందర్శించి లబ్ధిదారులతో మాట్లాడారు ఇండ్ల నిర్మాణంలో అవకతవకలు ఉంటే దృష్టికి తీసుకురావాలని సూచించారు అక్రమాలకు ఎవరైనా పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు ఇందిరమ్మండ్ల నిర్మాణంలో మరింత వేగం పెంచాలని సూచించారు లబ్ధిదారులకు అనుకూలంగా ఇండ్లను నిర్మించి ఇవ్వాలని కోరారు ఇందిరమ్మ లబ్ధిదారులంతా నిరుపేదలని వారికి గూడు ఏర్పడినంత వరకు అధికారులు సహకరించాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాలరావు నయాబు తహసిల్దార్ వి శ్రీనివాస్ ఎంపీ ఓ రాజగోపాల్ గృహ నిర్మాణ శాఖ ఏఈ సుప్రియ వైద్యులు డాక్టర్ వెంకటరమణ డాక్టర్ సాజిద పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు



# రహదారి ఇలా... ప్రయాణం ఎలా

**బురదమయంగా మారిన**

**బండపల్లి-కిష్టంపేట రహదారి**

చందుర్తి జూన్ 2 ప్రభాతవార్త:



ఇటీవల కురిసిన వర్షాలకు చందుర్తి మండలం బండపల్లి కిష్టంపేట రహదారి బురదమయంగా మారి ద్విచక్ర వాహనాలు వెళ్లలేని పరిస్థితి ఏర్పడింది, ప్రతి సంవత్సరం వర్షాకాలం ఈ రహదారి బురదమయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు, ఈ రహదారి గుంతల మయంగా మారడంతో స్థానిక శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ సంబంధిత శాఖ అధికారులతో మాట్లాడి ఇటీవలే గుంతలను పూడ్చి వేయించారు, మూడు కిలోమీటర్ల రహదారి ప్రతి వర్షాకాలం గుంతలమయం, బురదమయంగా మారడంతో ఈ ప్రాంత ప్రజల బాధ వర్ణాతీతం, ఈ రహదారిని సీసీ రోడ్డు, తారు రోడ్డుగా మార్చాలని పది సంవత్సరాల నుండి ప్రజా ప్రతినిధులకు, అధికారులకు విన్నవించిన ఫలితం శూన్యమని ప్రజలు ఆరోపిస్తున్నారు, ఈ రహదారి చందుర్తి, కోనరావుపేట, రుద్రంగి మండలాలతోపాటు ఇతర మండలాల ప్రజలు ఈ రహదారి వేంబడే ప్రయాణిస్తుంటారు, వర్షాకాలం రహదారి బురద మాయంగా మారడంతో ఆయా గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాల నుండి తిరిగి వెళ్ళడంతో దూరబారం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇప్పటికైనా ఈ రహదారికి పూర్తిస్థాయి మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

# తెలంగాణకు అన్యాయం చేస్తే ఊరుకోం

**◆పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ**

ఎండపల్లి ప్రభాతవార్త:



ధర్మపురి నియోజకవర్గంలోని పలు బాధిత కుటుంబాలను పరామర్శించి మండలంలోని అంబారీ పెట్ లో పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ మీడియాతో మాట్లాడుతూ, మిగులు బడ్జెట్ గా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసింది గత బిఆర్ఎస్ సర్కార్. అని బిఆర్ఎస్ ప్రభుత్వం నిర్మించిన కాలేశ్వరం ప్రాజెక్టు పనికి రాకుండా పోయిందికమిషన్ల కోసమే ప్రాజెక్టులు కట్టి టిఆర్ఎస్ నాయకులు లబ్ది పొందారు, కాలేశ్వరం ప్రాజెక్టు అవసరం లేకున్నా 1,50,000 మెట్రిక్ టన్నుల దాన్యం పండింది అంటే ప్రజలు అర్థం చేసుకోవాలి. కాలేశ్వరం ప్రాజెక్టు అవసరమా అని, లక్ష కోట్ల రూపాయలు వృధా తప్ప రైతులకు మేలు చేసిన దాఖలాలు లేవు, కెసిఆర్ మాదిరిగానే కమిషన్ల కోసం ఆంధ్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని చూస్తున్నారు, తెలంగాణకు అన్యాయం చేస్తే చూస్తూ ఊరుకోం, ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకుంటాం అన్నారుబిజెపి పార్టీకి తెలంగాణ రాష్ట్రంపై ఎందుకు అంత ద్వేషం అని ప్రశ్నించారు, బిజెపి ప్రభుత్వం తెలంగాణకు చేసిందేంటి ఇద్దరు సీఎంలను కూర్చోబెట్టి సమస్యను చక్కదిద్దే ప్రయత్నం చేయవలసిన బిజెపి ప్రభుత్వం తెలంగాణకు అన్యాయం చేస్తుంది అని విమర్శించారు, వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఈ విషయాల పై కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తాం, ఒక ప్రాంతానికి ఒక పార్టీకి ఎలా సపోర్ట్ చేస్తారో ప్రశ్నిస్తాం. అన్నారుతెలంగాణకు అన్యాయం చేస్తే ఊరుకోం. తెలంగాణకు రావలసిన నిధులు హక్కులు కోసం కేంద్ర ప్రభుత్వంపై పోరాడుతాం. అని తెలిపారు, వీరి వెంట నియోజకవర్గ మండల కాంగ్రెస్ నాయకులు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు లబ్ధిదారులకు అందజేయాలి

**◆ జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు వెంటనే లబ్ధిదారులకు అందజేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారుజిల్లా కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా అధికారులతో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ జిల్లా కేంద్రంలో అధికారులతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి జిల్లా అధికారులకు వివరిస్తూ వాటి అమలు మరియు అవి త్వరగా ప్రజలకు లబ్ధి చేకూరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అధికారులందరూ సమన్వయంతో పని చేసి లక్ష్యాలను సాధించాలని ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొన్నారు